# జీవిత సభ్యత్వం

## 2011 జూలై ఆగస్టులలో పంపిన వారి వివరాలు

| క్ర.సం | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | ఆగష్టు 2011 | క్రిష్ణవేణి, రాజామ్, శ్రీకాకుళం | 500.00 |
| 2. | ఆగష్టు 2011 | సెక్రటరి, డి.ఎస్.ఎ, నిజామాబాద్ | 1000.00 |
| 3. | ఆగష్టు 2011 | చైర్మన్, ఎ.పి.ఎం.సి, నిజామాబాద్ | 1000.00 |
| 4. | ఆగష్టు 2011 | జయశ్రీ, అనంతపురం | 500.00 |
| 5. | ఆగష్టు 2011 | వెంకట్‌రెడ్డి, గిద్దలూరు, ప్రకాశం | 1000.00 |
| 6. | ఆగష్టు 2011 | కొండ శ్రీకాంత్, సిరిసిల్ల, కరీంనగర్ | 1000.00 |
| | | **మొత్తము** | **5000.00** |

**శ్రీ కొండ శ్రీకాంత్, సిరిసిల్ల వారు పంపిన మనిఆర్డర్‌లో అడ్రస్సు సరిగ్గా లేనందున వారు పూర్తి అడ్రస్సు ఫోన్: 99595-53218 కు తెలియజేయగలరు.**

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/- పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది.
6. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా
పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్,
బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32,
జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2009-2011, **Dt.07-01-2009**

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :11 సంచిక: 4 హైదరాబాద్ 2011 ఆగష్టు పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-**





# మెహెరస్థాన్‌లో 135వ సహవాస్

మెహెరస్థాన్‌లో ఆగష్టు 21న, మూడవ ఆదివారం నాడు ఏలూరు బాబా సెంటర్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక నెలవారి సహవాస్ నిర్వహిస్తున్నట్లు మెహెరస్థాన్ సహవాస్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి వేణూకుమారి (ఏలూరు), శ్రీ కె. నారాయణరావు, రాజమండ్రి బాబా కేంద్ర అధ్యక్షులు గారి కుమార్తె కె. కుమారి మెహెర్ బాబా సందేశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ❀

# కొమరాడ కేంద్ర భవన నిర్మాణం

విజయనగరం జిల్లాలో పార్వతీపురానికి 15 కి॥మీ॥ దూరంలో గల కొమరాడ గ్రామంలో అవతార్ మెహెర్‌బాబా కొమరాడ కేంద్ర ప్రార్ధనా భవన నిర్మాణానికై శ్రీ అంబటి ఆదినారాయణ గారి భార్య శ్రీమతి అంబటి లక్ష్మి, ఉచితంగా తగిన స్థలాన్ని బాబా కేంద్రం పేరున రిజిష్టర్ చేయించారు.

ఈ చిన్న స్థలంలో రెండంతస్తుల భవనాన్ని నిర్మించి, క్రింది భాగంలో ఒక ఆఫీసు, ఫలహార, భోజన కార్యక్రమాలకై ఓ హాలు, పై భాగంలో అవతార్ మెహెర్‌బాబా చిత్రపటంతో బాబా దర్శన, సంకీర్తన, ప్రార్ధన, సందేశ కార్యక్రమాలకు మరో హాలు నిర్మించవలెనని ప్రతిపాదించడమైనది.

దీనికి సుమారు ఆరు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.

ఈ భవన నిర్మాణ కార్యక్రమంలో పలువురు బాబా ప్రేమికులు పాలుపంచుకోవాలని, వారందించే సహాయాన్ని బ్యాంకు డి.డి లేదా చెక్ ద్వారా 'సెక్రటరీ, అవతార్ మెహెర్‌బాబా కొమరాడ కేంద్రం, కొమరాడ-535 521, విజయనగరం జిల్లా పేరున, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో చెల్లింపబడునట్లు పంపవలెనని స్థానిక బాబా సెంటర్ సభ్యులు శ్రీ డి. వెంకటరావు **(9441870710)** ఒక ప్రకటనలో కోరారు.

# చదవండి - చదివించండి

మెహెర్‌బాబా మీ మిత్రులు - బంధువులకు బహుమతిగా అందించండి? చదవండి. వార్షిక చెందా రూ.100/-, జీవిత సభ్యత్వం - 1000/-. మరిన్ని వివరాలకు ఫోన్- 995 955 3218 సంప్రదించగలరు.





## బాబా సందేశం

మానవ జన్మ ఎత్తాక, జీవితంలో మంచి శ్రీమంతులుగా వున్నా, లేకున్నా ప్రతివారికీ బాధలనేవి తప్పక వుంటాయి. ఐతే, మానవులు ఆ బాధలకి లోబడ రాదు...

When one gets human form whether well placed in life or not, worries in a way become inevitable,but, one should not succumb to them

- Meher Baba P. 68, Darshan Hours

గౌరవ సంపాదకులు
మల్లాది కృష్ణానంద్
**99595-53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. ఫ్లీడర్ 6-12
3. గురుపూర్ణిమ వేడుకలు 13
4 మెహెర్‌స్థాన్ ధర్మశాల 15-16
5. కదిరి సహవాస్ 17-18
6. స్వర్ణోత్సవాలు 19
7. లార్డ్ మెహెర్ 20-28
8. ఏరుచ్ 29-35
9 బాటసారులు 36-37
10. ప్రార్ధనలు 38-39
11. ముఖ చిత్రం-శ్రీకాకుళం సహవాస్. ఫోటో- శ్రీ పి.వి. శ్రీనివాస్, రాజాం.

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

## హైదరాబాద్ జూబ్లీ సెంటర్

# వెండి పండుగ వేడుకలు

అవతార్ మెహెర్‌బాబా హైదరాబాద్ జూబ్లీ సెంటర్ రజతోత్సవ వేడుకల సందర్భంగా **2011 నవంబరు 13, ఆదివారం ఉదయం నుండి సాయంత్రం దాకా** ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు కార్యదర్శి శ్రీ రాజేంద్ర మెహెర్ తెలిపారు. బాబా ప్రేమికులందరూ ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనవలసిందిగా ఆయన కోరారు మరిన్ని వివరాలు వచ్చే సంచికలో.. ..,

# రాజాం సెంటర్ రజతోత్సవాలు

శ్రీకాకుళం జిల్లాలోని రాజాం బాబా సెంటర్ రజతోత్సవ వేడుకలు 2011 సెప్టెంబరు 10,11 తేదీలలో ఏర్పాటు చేసినట్లు, బాబా ప్రేమికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా సెంటర్ అధ్యక్షులు శ్రీ పి.వి. రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# సహవాస్ ప్రత్యక్ష ప్రసారాలు

తెలుగునాట జరుగుతున్న అవతారుని ప్రత్యేక సదస్సులు, సహవాస్ కార్యక్రమాలను వెబ్‌సైట్ www.avatarmeherbabainfo.com లో ప్రత్యక్ష ప్రసార ఏర్పాటు చేశారు. మీ కంప్యూటర్‌లలో ఈ కార్యక్రమాలను వీక్షించగలరు.

---

# పత్రిక రాకపోతే..,

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 నెలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. ఐతే మీ అడ్రస్‌కు పోస్టులో పత్రిక 25 వ తేదీ తర్వాత కూడా రాకపోతే ఒకటి రెండు రోజులు వేచి చూసి మరో పత్రిక కాపీ కోసం **శ్రీ యన్. మహేశ్వర్‌రావు 040- 27964050, 9441218841, శ్రీ కె.యస్.ఓంప్రకాశ్- ఫోన్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు. **ప్రతి నెలా 20వ తేదీ కల్లా** www.srimeherbaba.com **సందర్శించగలరు. మీ వార్షిక చందా సక్రమంగా చెల్లించగలరు.** ❃





## సంపాదకీయం

# అవతారుని ఉవాచ

**మెహెర్‌బాబా ప్రవచనాలలో ప్రధానంగా ద్యోతకమయ్యేది ప్రేమ.**

**ప్రేమ ద్వారా సాధించలేనిది ఏమీ లేదని మెహెర్‌బాబా పలుమార్లు పేర్కొన్నారు.**

There is nothing that Love cannot achieve and

there is nothing that Love cannot sacrifice **అని బాబా అన్నారు.**

**తనను గాఢంగా ప్రేమించమన్నారు.**

**ప్రతి ప్రేమికుడు తన ప్రేమావతారానికి ప్రతీకగా నిలవాలని బాబా అన్నారు.**

Those who truly love Me are My centres in the world **అని పేర్కొన్నారు.**

నా పేరు మీద ఏర్పాటు చేసే ప్రేమిక సహవాస్ కార్యక్రమాలు,

మరి ఇతర సమావేశాలు ఏవైనా, నా ప్రేమను పలువురికి తెలియజేసే మాధ్యమాలు కావాలని సూచించారు.

నేను పురాణపురుషుడను, ప్రేమావతారుడను అని సాధికారికంగా పలుమార్లు ప్రకటించారు.

అనంత ప్రేమ సాగరుడైన భగవంతుడు ప్రతివానిలోనూ వున్నాడు. నన్ను అధికాధికంగా ప్రేమించడం ద్వారా, ఒక రోజున నేనెవరో నీకు పూర్తిగా అవగతమౌతుందన్నారు.

బాబా తన ప్రేమికులను ఉద్దేశించి నిరంతరం ఆనందంగా వుండమన్నారు.

దేని గురించి బాధపడొద్దన్నారు. బాబా నామస్మరణలో, ప్రేమలో వుండగల్గితే చింతలేవీ వుండవని భరోసా ఇచ్చారు.

When the internal eye is opened, God, who is the object of search and longing, is actually sighted.

**ఇది అవతారుని ఉవాచ.** ❃

భగవదన్వేషకుని యదార్ధ జీవితగాథ

# ప్లీడర్

**ఆంగ్ల సంకలనం: అన్నా ఖండాలే, మెహెరాబాద్**
**తెలుగు సేత: జి. మోహన్‌రావు, విశాఖపట్నం**



## ప్లీడర్ -

మెహెర్‌బాబా చేసిన ఆధ్యాత్మిక ప్రవచనం ప్లీడర్ మనస్సుపై గాఢ ప్రభావం చూపింది.

బాబా అనర్గళ ప్రసంగం ప్లీడర్‌ను ఎంతగానో ఆకర్షించింది.

1929 సెప్టెంబరు 15న బాబా పర్షియా దేశ పర్యటనకు బయలుదేరారు. ఈ పర్యటన కంటే ముందు, రమ్జూ, పాద్రి, నావల్, కాకా బారియా, దస్తూర్, ప్లీడర్‌లను సమావేశపరచి ఒకరోజు ఉపవాసం పాటించమని ఆదేశించారు. కేవలం పాలు త్రాగవచ్చని చెప్పారు. వీరందరూ ఒకే గదిలో ఉండాలన్నారు.

ఆ తర్వాత రోజు నుంచీ ప్లీడరును ఒక్కడినే ఉపవాసం కొనసాగించమన్నారు. రాబోయే ఐదేళ్ళపాటు ప్లీడరు తనకిష్టమైనచోట ఈ ఉపవాసాన్ని పాటించమని బాబా అన్నారు. ఈ ఐదేళ్ళలో కొన్ని నెలలపాటు ప్లీడర్‌ని ఏకాంతవాసం ఉండమన్నారు. మరికొన్నిసార్లు ఓ సన్యాసిలాగా, కాషాయ వస్త్రాలు ధరించి, చేతిలో బిక్షాపాత్ర చేపట్టి, సన్యాసిలాగా ఏదేని మొదటి మూడు ఇళ్ళ నుండి బిక్ష స్వీకరించమని ఆదేశించారు. ఒకవేళ, ఆ ఇళ్ళ నుండి బిక్ష దొరకని పక్షంలో, కేవలం గోధుమ పిండి, ఉప్పు కలిపిన పిండితో గడపాలని బాబా అన్నారు.

ఆ రోజుల్లో సత్రాల్లో సన్యాసులకు ఉచితంగా గోధుమ పిండి దానంగా ఇచ్చేవారు.

1934 సెప్టెంబరు 15న కంటే ఓ 28 రోజుల ముందు నుండీ ప్లీడర్ ఏకాంతవాసంతో కేవలం మంచినీటితో వున్నాడు. ఈ సమయంలోనే ప్లీడర్ బాబాజాన్ దర్శనం చేసుకున్నాడు. బాబాజాన్ ప్లీడర్‌కు గట్టి ఆలింగనం ఇచ్చింది. ప్లీడర్‌ను తన ప్రక్కనే కూర్చొండబెట్టుకుని





గుర్రపు బగ్గీలో సుమారు నాలుగు గంటలు పైగా పూనా నగరంలో తనతోపాటు తీసుకెళ్ళింది.

'నీ గురువు నీకు రెండు లోకాల్లో జ్ఞానోదయం కలిగిస్తాడని' బాబాజాన్ దీవించింది.

1930 మార్చిలో బాబా నాసిక్‌లో వున్నారు. ఆ తర్వాత కొద్దిరోజులకు నాసిక్‌లోని గ్యాస్ మంజిల్ నుండి రుస్తుం గ్యారేజికి మారారు. ఆ సమయంలో బాబా ప్లీడర్ కోసం ఒక ప్రత్యేక గదిని కేటాయించి ఆయన్ని ఆ గదిలోనే ఏకాంతవాసం, కేవలం పాలు, అరటి పళ్ళతో వుండమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్లీడర్‌ను తన గదిని వదలి బయటకు రావద్దని బాబా ఆదేశించారు.

ఆ గదిలోకి ప్లీడర్ ప్రవేశించాక, ముందుగా మెహెర్‌బాబా తన చేతిలో ఒక గులాబీ పువ్వును తీసుకుని ఆ గదిలోకి వెళ్ళారు. ఆ గులాబీపై సువాసన కోసం అత్తరు కూడా జల్లారు.

తిరిగి బాబా ఈ గదికి 12వ రోజున ఉదయం 8 గంటలకు చేతిలో మల్లెపూల చెండుతో ప్లీడర్‌ను కలిసారు. ఆ తర్వాత, మెహెర్‌బాబా మెహెరాబాద్ వెడుతున్నానన్నారు. ప్లీడర్‌ను నాసిక్‌లోనే ఉపవాసం కొనసాగించమన్నారు. ఈ సమయంలో పాలు మాత్రమే తీసుకోవాలని ఆదేశించారు. మెహెరాబాద్‌లో తన ఏకాంతవాసం కోసం, మండలి వారి కోసం అనువైన ప్రదేశం ఎంపిక చేశాక, ప్లీడర్‌కు కబురు పంపుతామన్నారు.

1930 ఏప్రిల్‌లో బాబా ఒక సర్క్యులర్ విడుదల చేశారు. తొలిసారిగా బాబా సర్క్యులర్‌ను మండలి వారందరికీ చూపించారు. ఆ సర్క్యులర్‌లో ఇలా వుంది:- నేను ఏకాంతవాసంలోకి ప్రవేశించిన మూడు నెలల తర్వాత ప్లీడర్‌కు ఆధ్యాత్మిక పథంలో ప్రవేశం కలిపిస్తాను. లేదంటే అతనికి ఇష్టమైన బాటకు వెళ్ళేందుకు అనుమతి ఇస్తాను. ఆ దరిమిలా ప్లీడర్‌కు నాతో ఎలాంటి సంబంధం ఉండదని పేర్కొన్నారు.

1930 అక్టోబరులో బాబా ప్లీడర్‌ను మెహెరాబాద్‌లో పోస్టాఫీసు బిల్డింగులో ఏకాంతవాసం వుండమన్నారు. ఈ సమయంలో కేవలం పాలు మాత్రం తీసుకోవాలన్నారు. అలాగే, కఠిన మౌనం పాటించాలన్నారు. పోస్టాఫీసు గదిని వదలి ఎక్కడకీ వెళ్ళరాదన్నారు. బాబా ప్రేమిక మండలి సభ్యుడు సిద్దును ప్లీడర్‌కు సహాయకారిగా నియమించారు. ప్లీడర్‌కు సరైన సమయంలో పాలు, నీళ్ళు తీసుకురావడం, అతను ఉంటున్న గదిని శుభ్రం చేయడం, అలాగే అతను విసర్జించిన మూత్ర పాత్రను శుభ్రపరచడం, గది బయట కాపలా ఉండటం సిద్దూకి అప్పగించిన బాధ్యతలు. ప్లీడర్ ఏకాంతవాసంలో వుండగా చదవడం, రాయడం కూడా నిషేధం అన్నారు. బాబా నామం జపిస్తూ మౌనంగా వుండాలని బాబా ఆదేశించారు.

1930 నవంబరు నుంచీ మెహెర్‌బాబా మెహెరాబాద్‌లోని పంచవటి గుహలో ఏకాంతవాసం వున్నారు.

ఫ్లీడర్ పోస్టాఫీసు గదిలో వున్న సమయంలో ఒక రోజున విచిత్ర సంఘటన జరిగింది. అదేమంటే, అతను తలెత్తి పోస్టాఫీసు గది పైభాగాన్ని చూడగా, పొడవాటి త్రాచుపాము కనిపించింది. అదేమో చిన్నగది. గది పైభాగాన గల చూరుల్లోంచి పెద్ద త్రాచు వ్రేలాడుతోంది. బయటకు పోరాదన్నది బాబావారి ఆదేశాలు. గట్టిగా పాము-పాము అని అరవడానికేమో మౌనంలో వున్నాడు. భయకంపితుడయ్యాడు. కాపలా ఉండాల్సిన సిద్దూ బయట పనిమీద ఎక్కడకో వెళ్ళాడు. ఏమీ పాలుపోని స్థితి. బాబా నామం స్మరిస్తూ, పై చూరులో వ్రేలాడుతున్న త్రాచుని చూడటం మినహా ఏమీ చేయలేని నిస్సహాయతగా అలాగే ఉండిపోయాడు. ఇలా కొన్ని గంటలు గడిచిపోయాయి. చివరకు పాలు తీసుకుని సిద్దు వచ్చాడు. అతడ్ని చూస్తూనే, ఇంటి కప్పు పైభాగాన వ్రేలాడుతున్న త్రాచు పాముని సైగలతో చూపించాడు. ఆ పాముని చూసి సిద్దు కూడా భయపడ్డాడు. కొన్ని క్షణాలు అవాక్కయ్యాడు. మారు మాట్లాడలేదు. ఆ తర్వాత బయటకొచ్చి మండలి సభ్యులు పెండూ, ఛగన్‌ల కోసం గట్టిగా అరిచాడు. వారిద్దరూ పరుగున ఫ్లీడర్ వుంటున్న గది దగ్గరకి వచ్చారు. ఆ త్రాచు పాము ఇంటి కప్పు పై భాగన ఓ మూలగా వ్రేలాడుతోంది. దాన్ని క్రిందకు దించి చంపాలంటే చాలా కష్టం. ఐతే, ఛగన్, పెండూలు ఒక పొడవాటి కర్రకు కిరోసిన్‌లో తడిపిన గుడ్డను కట్టి, గుడ్డకు మంట అంటించి పాముకు దగ్గరగా పెట్టారు. పాము బుసలు కొడుతూ, విషం కక్కుతూ, చుట్ట చుట్టుకుని నేల మీద పడింది. మంటపెట్టిన గుడ్డ వల్ల పై కప్పు పెంకులు కూడా పగిలి పోయాయి. అలా క్రింద పడిన పాముని ఛగన్, పెండూలు గట్టి కర్రతో నడుం విరగొట్టారు. ఛగన్ త్రాచు పాము తలపై మరో మారు గట్టిగా కొట్టాడు. పాముల్ని చంపడంలో ఛగన్ గొప్ప మొనగాడు. ఐనా కూడా ఈ త్రాచుని చంపాక స్పృహ తప్పాడు. ఇంత జరుగుతున్నా ఫ్లీడర్ పెదవి కదప లేదు. భయంతో గది వదలి బయటకు పారిపోలేదు. చేపట్టిన మౌనం విడనాడక మెహెర్‌బాబా వారి ఆజ్ఞలను శిరసావహించాడు. బాబావారి ఆదేశాలను తు.చ తప్పక పాటించాడు.

మెహెర్‌బాబాకు కూడా ఫ్లీడర్ అంటే అమితమైన ప్రేమ, గౌరవం వుండేది.

మెహెర్‌బాబా ఇంగ్లాండుకు రాజపుతానా ఓడలో ప్రయాణించినప్పుడు, అదే ఓడలో ఇంగ్లాండుకెళ్తున్న గాంధీజీతో బాబా తన మండలి గురించి, ముఖ్యంగా ఫ్లీడర్ గురించి గంభీరంగా ప్రస్తావించారు. ఫ్లీడర్ గురించి బాబా గాంధీజీతో ఇలా అన్నారు. 'ఒక పార్శీ యువకుడు - ఫ్లీడర్ - అతని పేరు' నా ఆదేశాల మేరకు అతను గత రెండున్నర సంవత్సరాలుగా కేవలం పాలు త్రాగుతూ జీవిస్తున్నాడు. అతను చాలా ఆరోగ్యంగాను, ఆనందంగాను వున్నాడు. అతను కేవలం పాలు త్రాగి జీవించడమే కాదు, ఒక చిన్న గదిలో పుస్తకాలు, పేపర్లు చదవడం, రాయడం కూడా నిషేధించాను. నేను కూడా





అతన్ని చాలా అరుదుగా కలుస్తాను. తరచు నేను ఏదో ఒక చోట పర్యటనలో వుండటం వల్ల నేను అతడిని కలిసే అవకాశం కూడా చాలా తక్కువ. నాసిక్‌లో నేనున్న సమయంలో కూడా అతడ్ని నేను చాలా అరుదుగా కలిసాను. గత రెండున్నర సంవత్సరాలలో నేను కేవలం ఓడజనుసార్లు కలిసుంటాను. ఐనప్పటికీ నేనెప్పుడడిగినా, ఆనందంగా సంతోషంగానే ఉన్నానని అతడు చెప్పేవాడు.

అతని జీవిత లక్ష్యం ఏమంటే 'బ్రహ్మైక్య సాధన. **గాడ్ రియలైజేషన్..**

మెహెరాబాద్‌లో మూడు సంవత్సరాల ఏకాంతవాసం ముగిసిన పిదప, బాబా ఫ్లీడర్‌ను బొంబాయికి పంపారు. ఆ తర్వాత మన దేశంలోగల పలు పుణ్య క్షేత్రాలను సందర్శిస్తూ, ఆయా ప్రాంతాల్లోని సాధు, సన్యాసులను దర్శించమన్నారు. అలా తిరిగి తిరిగి చివరకు ఫ్లీడర్ మెహెరాబాద్‌కు వచ్చాడు.

అలా మెహెరాబాద్‌కు వచ్చిన ఫ్లీడర్ బాబావారితో తరచు, నీ ఆదేశాలతో మౌనం పాటించాను. ఏకాంతవాసం గడిపాను. ఐనప్పటికీ భగవంతుని దర్శనం గురించి నీవు ఊసెత్తడం లేదని నిష్టూరంగా మాట్లాడేవాడు. బాబా తన సహజధోరణిలో, మౌనంగా ఆయనిచ్చిన ఆదేశాలను మరి కొంతకాలం కొనసాగించమని కోరేవారు.

ఒక సందర్భంలో, మండలిలో మరెవరికైనా ఇలాంటి అవకాశం నేనిచ్చానా? అని బాబా ఎదురు ప్రశ్నించారు.

ఐతే ఒకరోజున ఫ్లీడర్ తనలో కట్టలు తెంచుకుంటున్న ఆవేశాన్ని అదుపుచేసుకోలేక పోయాడు. భగవద్దర్శనం గురించి ప్రస్తావించడమే లేదని బాబావారిపై తన కోపాన్ని, విసుగునూ తిరిగి తీవ్రంగా ప్రదర్శించాడు.

ఈ సమయంలో బాబా వారి సమక్షంలోకి మండలి సభ్యుడైన పెండూను పిలిపించారు. అలా వచ్చిన పెండూతో నీవు ఎంతకాలంగా తనతో వుంటున్నావని బాబా అడిగారు.

1922 నుండి అని క్లుప్తంగా పెండూ జవాబిచ్చాడు.

నీవు నానుండి ఏమి ఆశిస్తున్నావ్? అని బాబా పెండూని తిరిగి అడిగారు.

'ఏమీ లేదు' బాబా అన్నాడతను.

అలాగయితే నా దగ్గర ఎందుకుంటున్నావ్? అని బాబా ప్రశ్నించారు.

'నీ సేవ చేసుకునేందుకు, నిన్ను సంతోష పరిచేందుకు,

నీ ఆజ్ఞలను పాటించడమే నా విధి' , అని పెండూ బాబాతో వినయంగా చెప్పాడు.

ఆ దరిమిలా బాబా పెండూను పంపి వేసి ఫ్లీడర్‌కు చివాట్లు పెట్టారు.

'పెండూ నా దగ్గర కొన్ని సంవత్సరాలుగా వుంటున్నాడు. అతనెంత కష్టపడి పనిచేస్తాడో నీకు తెలుసు. అంతగా చేస్తూ కూడా, నా నుండి ఏమీ ఆశించడు!

నీవూ ఆ అలవాటు అలవరచుకోవాలి.

అప్పుడే నీవు అడగకుండానే, నీవు ఆశించింది నా నుండి నీకు తప్పక లభ్యమౌతుందని

హితవు చెప్పారు.

ఆ తర్వాత కొన్ని నియమాలు చెప్పి ప్లీడర్‌ను బొంబాయికి వెళ్ళమన్నారు.

ఇదేమీ తొలిసారి కాదు. ప్లీడర్ ఆ తర్వాత్తర్వాత అనేక దఫాలు బాబా అతనికి భగవదర్శనం ఇప్పించలేదని ఫిర్యాదు చేసేవాడు.

మెహెర్ బాబా మండలిలో ముఖ్యుడు **భగవంతుని స్వరం – The Tongue of God** గా పేరు గడించిన ఏరుచ్, ప్లీడర్ విషయమై తన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఒక సందర్భంలో ఇలా అన్నారు.

ప్లీడరు అవతారునితో నేనెంతో కాలంగా నీ ఆజ్ఞలను, ఆదేశాలను శిరసావహించి, తు.చ.తప్పక అమలు చేస్తున్నాను. నీకు చీమైనా కుట్టినట్లు లేదు. ఏమాత్రం మాట్లాడక మిన్నకున్నావని గట్టిగా తనను తాను మరచిపోయి నిందారోపణలు చేశాడు.

ఇది గమనించిన అవతారుడు ఏం చేశారంటే, ఒక్క ఉదుటన తన గది నుండి బయటకు వచ్చి, మౌనంగా ప్లీడర్ నోటిని తన చేతితో మూయించారు.

అంతేకాదు, 'ఎంతోకాలంగా నీవు పడిన శ్రమంతా ఒక్క క్షణంలో మటుమాయం అవుతుంది', జాగ్రత్త అన్నట్లు బాబా అతడిని హెచ్చరించారు.

దాంతో ప్లీడర్ తమాయించుకుని గమ్మున్నాడని ఏరుచ్ ఆనాటి **జ్ఞాపకాలను వివరించాడు.**

గొప్ప జ్ఞాని ఎవరో పేర్కొన్నట్లు **'బినా మాంగే మోతీ మిలే,**

**మాంగే మిలే న భిక్ష'**

భగవంతుడిని అడగకపోతే అమూల్యమైన సంపదను ప్రసాదిస్తాడు. అడిగితే భిక్ష కూడా ప్రసాదించడని ఏరుచ్ ప్లీడర్ ప్రస్తావనలో వివరించారు.

బాబావారి ఆదేశాల మేరకు ప్లీడర్ ఎందరో సాధువుల్ని సందర్శించాడు. అతను దర్శించుకున్న సాధువులందరిలోకి హిమాలయాల్లోని రిషికేష్‌లో వున్న కేశవానంద మహరాజ్ ఆయన్ని బాగా ఆకర్షించాడు. కేశవానంద మహారాజ్ ఆరవ భూమికలో వున్న గొప్ప సాధువనీ, ఆయన ఆధ్యాత్మికంగా తన ప్రతినిధి అని బాబా సూచించారు.

1934 ప్రాంతంలో ప్లీడర్ కేశవానంద మహరాజ్‌ను కలిశాడు. కేశవానంద మహరాజ్ తన శిష్యుల్ని మినహా, ఇతరులు ఎవ్వరినీ వారెంత గొప్పవారైనా కూడా తన పాదాలు తాకనివ్వడు. అగ్రకులస్థులైన బ్రాహ్మణ పండితులను కూడా కేశవానంద మహరాజ్ దగ్గరకు రానీయడని ప్రతీతి. తీవ్ర చలికాలంలో సయితం, తెల తెలవారుతుండగానే గంగా నదిలో నిండా మునిగి స్నానం చేసి సూర్యుడు ఉదయించే దిక్కున ధ్యానంలో తదేకంగా కూర్చునేవాడాయన. క్రమేణా సూర్యునితోపాటు తన ధ్యాన ముద్రను మారుస్తూ, సాయంత్రానికి సూర్యాస్తమయంలో కళ్ళు తెరచి, తన భిక్ష కోసం వెళ్ళేవాడాయన. ఆయన తన చేతిలో ఎప్పుడూ పొడవాటి కర్రను వుంచుకొనేవాడు.





ఎందుకంటే, ఎవరైనా ఆయన పాదాలు తాకాలని ప్రయత్నిస్తే వారిని దూరంగా తరిమేయడానికై చేతిలో కర్రతో వుండేవాడాయన.

అలాంటి కేశవానంద మహారాజ్‌ని దర్శించుకుందామని రిషికేష్‌కు ప్లీడర్ వెళ్ళాడు. ఆయన శిష్యులతో మహారాజ్ దర్శనం ఇప్పించమని వేడుకున్నాడు. ఐతే, మహారాజ్ దర్శనం కుదరదని శిష్యులు వారిస్తుండగా, దూరం నుంచి చూసిన మహారాజ్ స్వయంగా ప్లీడర్‌ను తన దగ్గరగా పిలిచారు.

ప్లీడర్ రాక గురించి మహారాజ్ అడిగి తెలుసుకున్నారు.

ప్లీడర్ తన గురువు మెహెర్‌బాబా పంపారని, మీ దర్శనం చేసుకోవాలని ఆదేశించారని చెప్పి మెహెర్‌బాబా ఫోటోని మహారాజ్‌కు చూపించాడు.

కేశవానంద్ మహారాజ్ క్షణకాలం కళ్ళు మూసుకుని, తెరచి, సరే నీవు మా ఆశ్రమంలో ఆరు నెలలపాటు ఉండొచ్చు.

నీకు భగవద్దర్శనంలో నేను సహాయపడతానని మహారాజ్ ప్రకటించారు.

ఐతే, స్వామీ – నేను బాబావారి ఆజ్ఞ ప్రకారం తమరి దర్శనం కోసం వచ్చాను.

నాకు భగవద్దర్శనం కావాలంటే అది బాబావారి చేతుల్లోనే ఆధారపడి వుందని చెప్పాడు.

మహారాజ్ నవ్వుతూ అందుకు సరేనన్నారు.

ప్లీడరును చూసిన కొంతమంది సాధువులు, మహారాజ్‌తో స్వామీ ఇతను పార్శీ యువకుడు. చేపలు,మాంసం భక్షిస్తాడు. అలాంటివాడిని మీ పాదాలు తాకేందుకు ఎలా అనుమతించారని మహారాజ్‌ను అడిగారు.

అందుకు మహారాజ్ జవాబిస్తూ, మీకు అతని గురువు ఎవరో తెలుసా?

మీకు ప్లీడర్ ఎవరో ఎరుకా? అని హెచ్చరిస్తూ, మీ అందరికన్నా ఆధ్యాత్మికంగా అతను ఎంతో ఉన్నతుడు.

అందుకే నా పాదాలు తాకనిచ్చానని మహారాజ్ సమాధానమిచ్చారు.

ప్లీడర్ కొంతకాలం రిషికేష్‌లో కేశవానంద మహారాజ్ ఆశ్రమంలో వున్నాడు. గంగా నది నిండుగా పొంగి పొర్లుతుంటే, కేశవానంద్‌జీ స్నానమాచరించే సమయంలో బక్కెట్ల కొద్దీ గంగా జలాలను ఆయన శిరస్సుపై కుమ్మరించానని ప్లీడర్ పేర్కొంటాడు.

దీంతో స్వామీజీ ఎంతో ఆనందించి, నిన్ను ఇలా చూసి నీ గురువు పరమానందభరితుడౌతాడని స్వామి అన్నారని ప్లీడర్ పేర్కొంటాడు.

అంతేకాదు, ఈ పార్శీయువకునికి త్వరలోనే భగవద్దర్శనం లభిస్తుందని, నీకు భగవదర్శనం కోసం గీతా పఠనం అవసరంలేదని, నీ గురువే అందుకు సహాయపడతాడని కేశవానంద్‌జీ అన్నారు.

ఇది ఇలా వుండగా, ఒక దఫా బొంబాయికి వెళ్ళిన ప్లీడర్ అక్కడున్న తన తల్లి,

సోదరి, తమ్ముళ్ళను చూడ్డానికై వారింటికి వెళ్ళాడు. ఆ సమయంలో వారందరూ ఎన్నో కష్టాల్లో వున్నారు. ప్లీడర్ బాబా ఆదేశాలమేరకు మౌనం పాటిస్తున్నాడు. బొంబాయిలో తమ తల్లి వారుంటున్న ఇంటికి ప్రక్కన వున్న వాళ్ళు తరచూ సూటీ బోటి - పుల్లవిరుపు మాటలతో వారిని ఎంతగానో వేధిస్తున్నారని, వారి గురువైన మెహెర్‌బాబాను వేళాకోళపు మాటలతో వెక్కిరిస్తున్నారని, ప్లీడర్ చెల్లెలు తన అన్నగారితో చెప్పుకుని బాధపడింది.

ఆ ప్రక్కింటివాళ్ళని ఎలాగైనా బెదిరించి తమ జోలికి రాకుండా చూడమని ఆమె వేడుకుంది.

దాంతో ప్లీడర్ తన చెల్లెల్ని వెంటబెట్టుకొని ఆ ప్రక్కింటి వాళ్ళింటికి వెళ్ళాడు.

'ఇకపై మా వాళ్ళను కనుక బెదిరించడం, వెటకారంగా ప్రవర్తిస్తే, మీ ఇంట్లో చావులు తప్పవు అని ఒక కాగితం రాసి ఆ ఇంట్లో వాళ్ళకి ప్లీడర్ అందజేశాడు.

కొంతకాలమయింది.

ఒక సందర్భంలో మెహెర్‌బాబా బొంబాయి వచ్చినప్పుడు ప్లీడర్ వాళ్ళ తల్లి వుంటున్న ఇంటికి బాబా వెళ్ళారు.

ప్లీడర్ చెల్లెల్ని వెంటబెట్టుకుని బాబా వారిచే చప్పట్లు కొట్టిస్తూ ప్రక్కింటి వైపు చూసుకుంటూ అటూ ఇటూగా కొద్దిసేపు నడిచారు.

ఆ ప్రక్కింటి వాళ్ళు ఇదేమీ పట్టించుకోలేదు.

ఎప్పటి మాదిరిగానే ప్లీడర్ కుటుంబీకుల్ని కవ్వించి, ఏడిపించడం మరింత ఎక్కువ చేశారు.

కొద్దిరోజులు గడవక మునుపే ప్లీడర్ శాపం ఫలించినట్లు ఆ ఇంటి యజమాని అకస్మాత్తుగా మరణించాడు.

మరో రెండ్రోజుల్లోనే ఆ ఇంటి అల్లుడు, ఆ తర్వాత వారి ఆఖరి కొడుకు రోడ్డు ప్రమాదంలో మరణించాడు.

ఇలా ఒకరి తర్వాత మరొకరు నెల రోజుల్లోపుగానే ముగ్గురూ ఆకస్మికంగా చనిపోయారు.

ఇది తెలిసి ప్లీడర్ చాలా బాధపడ్డాడు. దాంతో ప్లీడర్ నేరుగా బాబా దగ్గరకెళ్ళి తాను చేసిన తప్పిదాన్ని వెళ్ళబుచ్చాడు. క్షమించమని బాబాని వేడుకున్నాడు.

బాబా ప్లీడర్‌ను అక్కున తీసుకుని, ఓదార్చి, ఇదంతా నాకు ముందుగానే తెలుసు.

అందుకే ఆనాడు వారి ఇంటిని చూసుకుంటూ వారి ఇంటి ముందు పచార్లు చేశాను.

కానీ వారు అది గమనించలేదు.

ఆ అవకాశాన్ని వారు చేజేతులా జారవిడుచుకున్నారు. నీవెంతో కఠిన ఆధ్యాత్మిక నియమాలు పాటిస్తున్నావు కాబట్టి, నీవిచ్చిన శాపం అమలు జరిగిందని బాబా అన్నారు.

**సశేషం**





# కోఠి సెంటర్‌లో గురుపూర్ణిమ వేడుకలు




గురు పూర్ణిమ పర్వదిన సందర్భంగా కోఠి సెంటర్‌లో జూలై 15న సాయంత్రం 5 నుండి 8 గంటల దాకా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గురు పూర్ణిమ రోజుననే 1972వ సంవత్సరంలో హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో మెహెర్‌బాబా సెంటర్ ప్రారంభించడమైందని, ఆనాటి విషయాలను వివరంగా సెంటర్ నిర్వాహకులు శ్రీ నోరి హనుమంతరావు తెలిపారు. ముందుగా సాయంత్రం 5 నుండి బాబా వారి ఏకనామం నిర్వహించి అనంతరం మెహెర్‌బాబాను దర్శించుకున్న పలువురు మహిళా బాబా ప్రేమికుల ప్రసంగాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో బాబా ప్రేమికులు శ్రీ వెంకయ్య గారి సతీమణి - శ్రీమతి యల్. సరస్వతి గారు, శ్రీ ఎ. యస్. జగన్నాధ్ గారి సతీమణి శ్రీమతి రుక్మిణి అలాగే కోఠి సెంటర్ నిర్వాహకులలో ముఖ్యురాలు శ్రీమతి నోరి మీనాక్షమ్మ గారు వారి వారి అనుభవాలను చక్కగా వివరించారు. వీరు అంతకుముందు వేదికలపై మైకులో ఎప్పుడూ మాట్లాడలేదు. మేం మైకులో మాట్లాడ్డం ఇదే ప్రథమం అని అంటూ, 1950 వ దశకంలో తొలిసారిగా అవతారుని దర్శనం చేసుకోవడం, ఆ దరిమిలా వారు భగవంతుని సాంగత్యంలో, నిరంతరం బాబా నామస్మరణలో గడుపుతున్న వైనం చాలా చక్కగా వివరించారు. ఐతే సమయాభావం వల్ల వీరికి కేవలం 5 -10 నిముషాల సమయమే కేటాయించడం వల్ల వారు చెప్పదల్చుకున్న విషయాలన్నింటినీ అంత తక్కువ సమయంలో చెప్పలేకపోయారు. వారికి కనీసం 40 నిముషాలైన ఇవ్వగల్గితే చాలా చక్కని క్రొత్తవిషయాలు చెప్పగలరని, కాబట్టి మరో ప్రత్యేక వేదికపై కేవలం వారి వారి అనుభవాల వివరణకై తగిన సమయం కేటాయించి మరో ప్రత్యేక కార్యక్రమం త్వరలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. ముందుగా, కోఠి సెంటర్ ప్రవేశ ద్వారం వద్ద చేపట్టిన విస్తరణ పనులకు బాబా ప్రేమికులు శ్రీ ఎ.ఎస్. జగన్నాధ్ లాంఛనంగా ప్రారంభించారు. గురు పూర్ణిమ పవిత్ర దినం. కోఠి సెంటర్ వ్యవస్థాపక దినోత్సవం, ఈ రెండింటి దృష్ట్యా అవతారుని కోఠి కేంద్రం అత్యంత సుందరంగా అలంకరించారు. బాబా ప్రేమికులూ విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ❀

# కామారెడ్డి సెంటర్

మెహెర్‌బాబా ప్రేమాలయము నందు మెహెర్‌బాబా 86వ మౌన దిన వార్షికోత్సవం సందర్భంగా 09.07.2011 అర్ధరాత్రి నుండి 10.07.2011 అర్ధరాత్రి వరకు మౌనం పాటించడమైనది. ఈ ఉత్సవములో దాదాపు 100 మంది బాబా ప్రేమికులు పాల్గొన్నారు. ఈ ప్రేమాలయము నుండి 30 మంది ప్రేమికులు మెహెరాబాద్ వెళ్ళారని, సెంటర్ అధ్యక్షులు శ్రీ ఎల్లంకి రాజేశం ఒక ప్రకటనలో తెలిపారు. ❀

# మంచిర్యాల బాబా సెంటర్‌లో

మంచిర్యాల బాబా సెంటర్‌లో 86వ మౌన దిన వార్షికోత్సవం సందర్భంగా 09.07.2011 అర్ధరాత్రి నుండి 10.07.2011 అర్ధరాత్రి వరకు, శ్రీ బండవరం రంగనాథస్వామి, తదితరులు పలువురు బాబా ప్రేమికులు మౌనం పాటించినట్లు శ్రీ బాలాజీ సింగ్ తెలిపారు.

# తాడేపల్లిగూడెం

2011 జూలై 10న, 86వ మౌన వార్షికోత్సవం సందర్భంగా, తాడేపల్లిగూడెం సెంటర్‌లో 80 మంది బాబా ప్రేమికులు మౌనం పాటించారు. కొద్ది మంది ప్రేమికులు బాబా కీర్తనలు చేయుటకు వీలుగా మౌనం పాటించ లేదు. బాబా సెంటర్‌ను ఉదయం 7 గంటల నుండి రాత్రి 12 వరకు స్థానిక పౌరులు బాబావారిని దర్శించుకునేందుకు వీలుగా తెరచి వుంచినాము. బాబా ప్రేమికులు అందుబాటులోవున్న బాబా సాహిత్యాన్ని చదువుతూ, బాబా నామం చేసుకుంటూ మౌనం పాటించారు.

స్థానికంగా గల పాఠశాలలో టీచర్లుగా పనిచేస్తున్న మహిళా టీచర్లకు, తదితరులకు వారు నిత్యం వాడుకునేందుకు వుపయోగించేలాగ గొడుగులను బాబా సమక్షంలో మౌనంగా పంచిపెట్టినాము. చాలామంది ప్రేమికులు మౌనం పాటించడము మూలంగా, వారికి సంబంధము గల అనేక మంది బంధు మిత్రులకు బాబా మౌన వార్షికోత్సవ విశిష్టత తెలిసే అవకాశం కలిగింది. బాబావారి జన్మ దినోత్సవంతో పాటు, మౌన వార్షికోత్సవం, అమరతిథి వేడుకలు కూడా బాబా కేంద్రంలో ఏర్పాటు చేసి, తద్వారా స్థానిక ప్రజానీకానికి బాబావారి నామవ్యాప్తికి దోహదపడాలని మేం కృషి చేస్తున్నాం.

**డాక్టర్ విజయసారధి, ప్రెసిడెంట్ (94403 44104)**








# మెహెర్‌స్థాన్ ధర్మశాల

# 6వ వార్షికోత్సవం

కొవ్వూరులోని మెహెరస్థాన్ ధర్మశాల 6 వ వార్షికోత్సవం 31.07.2011 ఆదివారం ఘనంగా ముగిసింది. బాబా ప్రేమికులు మహారాష్ట్ర, హమీర్‌పూర్ నుండి విశేషంగా హాజరయ్యారు. మన తెలుగు ప్రాంతాల నుండీ బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మెహెర్‌నాథ్ కల్చూరీ ముఖ్య అతిధిగా మెహెరాబాద్‌నుండి సతీసమేతంగా విచ్చేసారు. ఆయన బాబా సందేశాలపై ప్రసంగిస్తూ, బాబా సాహిత్యం ఎంత చదివినా, నిరంతరం బాబా నామస్మరణలో గడిపిన వారికి చక్కని భగవదనుభూతి లభిస్తుందని అన్నారు. భగవంతుని దర్శనం కావాలనే ఆరాటం వుండటం అభినందనీయమని, మనం నిత్యం చూసే ఈ ప్రాపంచిక మెప్పు కాకుండా, భగవంతుని ఆశీర్వాదం కోసం తపించాలని మెహెర్‌నాథ్ హితవు చెప్పారు. బాబా చెప్పినట్లు కర్మకాండలకు ప్రాధాన్యత ఇవ్వొద్దని, మెహెరునికి విధేయులుగా వుండేందుకు ప్రయత్నించాలని అన్నారు. ఉత్తరాది నుండి విచ్చేసిన బాబా ప్రేమికురాలు శ్రీమతి రాఖీ శర్మ విశేష ప్రసంగం చేశారు. ఆమె ప్రసంగం బాబా ప్రేమికులను ఆలోచింపజేసేదిగా వుందని పలువురు అభిప్రాయపడ్డారు. రాఖీ శర్మ తన పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ ఆ రోజుల్లో మెహెర్‌బాబాను దర్శించుకునేందుకు వచ్చిన వారిని కొవ్వూరు మెహెరస్థాన్‌కు వెళ్ళారా? అని అడుగుతుండేవారని, వెళ్ళ లేదు బాబా..అని అంటే, బాబా నొచ్చుకునేవారని ఆమె అన్నారు. తనకు ఇన్నాళ్ళకు మెహెరస్థాన్ దర్శించుకునే సౌభాగ్యం లభించిందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ బాబా ప్రేమికులు కార్యకర్తలు- కార్యనిర్వాహకులు ఎలా మెలగాలన్న విషయాలను మెహెర్‌బాబావారి కార్యదర్శి, శిష్యుడైన శ్రీ ఆది.కె.ఇరానీ

జస్ట్ లౌ హిమ్ – అనే గ్రంథంలో ఉటంకించిన అంశాలను ఆమె చదివి వినిపించారు. బాబా ప్రేమికులతో కార్యనిర్వాహకులుగా అధికారిక దర్పం ప్రదర్శించవద్దని, వ్యక్తిగత ప్రేమ అలవరచుకోమని సూచించినట్లు ఆమె వివరించారు. ఓర్పు, వినయం, సహ ప్రేమికులనందర్నీ కలుపుకుని వెళ్ళే స్వభావం, పరస్పర అవగాహన పెంపొందించుకోవాలని సూచించినట్లు రేఖా శర్మాజీ పేర్కొన్నారు. అందరూ గుర్తుంచుకోదగ్గ ఉదాహరణ కూడా ఒకటి ఆమె ఇలా చెప్పారు. ఒక రోజున బాబా సమాధి దర్శనానికి ఒక వ్యక్తి పాదరక్షలతో సమాధిలోనికి వెళ్ళడం గమనించి, దగ్గర్లోనే వున్న వాలంటీరు ఒకామె అతనిపై చిందులు తొక్కుతుంది. దూరం నుంచి బాబా మండలి సభ్యుడు ఏరుచ్ ఇదంతా గమనిస్తున్నాడు. పరిస్థితి శృతి మించుతోందని భావించిన ఏరుచ్, ఆతని దగ్గరగా వచ్చి, వాలంటీర్‌ని ఏం జరుగుతోందని ప్రశ్నించాడు. వాలంటీర్ తన అభ్యంతరాన్ని తిరిగి వల్లె వేస్తుంది. ఆ వచ్చిన వ్యక్తికి కృత్రిమ కాలు అమర్చారు. అవి తీసివేస్తే అతను నడవటం కష్టం. నీ రూల్సుతో అవతలి వ్యక్తిని ఇబ్బంది పెట్టకు. మెహెర్‌బాబా ఇది ఇష్టపడదు. బాబా ఆతని హృదయంలో వున్నాడు. ఆతని హృదయాన్ని గాయపరచక వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వాలంటీర్లు నడుచుకోవాలని చెప్పి, ఆ వ్యక్తిని పాదరక్షలతోనే సమాధిలోనికి దర్శనానికి ఏరుచ్ అనుమతింప జేశారు. ఇలా అనేక విషయాలను శ్రీమతి రేఖా శర్మ తన ప్రసంగంలో వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జిల్‌పిల్‌వార్ మాధవరావు, శ్రీ కోడూరి ప్రసాద్, శ్రీ బి.రామకృష్ణయ్య, శ్రీమతి మెహెర్ లత, తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు.

ముందుగా ప్రార్థనలు, నగర సంకీర్తన, సప్తవర్ణ పతాకావిష్కరణ, అవతారుని పుష్పమాలాలంకరణ ఎంతో వేడుకగా జరిగాయి.

అనంతరం జరిగిన సహవాస్ కార్యక్రమాన్ని శ్రీ బి.రామకృష్ణయ్య నిర్వహించారు. పలు బాబా సెంటర్లనుండి విచ్చేసిన బాబా ప్రేమికుల భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వై. యస్. రావ్ కార్యదర్శి నివేదిక సమర్పించారు.

## వర్ని కేంద్ర 8వ వార్షికోత్సవం

వర్ని కేంద్ర 8వ వార్షికోత్సవం 12.06.2011వ తేదీన ఘనంగా జరిగాయి. సహవాస్ కార్యక్రమాన్ని అధ్యక్షులు, ఆంధ్రా సెంటర్, శ్రీ ప్రసాద రాజు నిర్వహించారు. బాబా ప్రేమికులు, శ్రీ డి.వి.సుబ్బారావు, శ్రీ వి.యస్. రావు, శ్రీ టి.వి. నాగేశ్వరరావు తదితరులు బాబా ప్రేమ సందేశాలపై ప్రసంగించారు. కాగా, వర్ని, నిజామాబాదు, కామారెడ్డి, కంకల్, గర్గుల్, సిరిసిల్ల, హైదరాబాదు సెంటర్ల నుండి వచ్చిన బాబా ప్రేమికులు భజనలు, గీతాలు ఆలాపించారు.





## ముగిసిన మూడ్రోజుల కదిరి సహవాస్



Beloved's Bonze statue in Meherstham
Kovvur, W.G. Dist, A.P. India

కదిరి పట్టణంలో 23.07.2011 నుండి 25.07.2011 వరకు 3 రోజులు వైభవంగా సహవాస్ కార్యక్రమం జరిగింది. 68 కేంద్రముల నుండి సుమారు 1500 మంది ప్రేమికులు పాల్గొన్నారు. సుమారు 20 మంది బాబా ప్రేమికులు వివిధ అంశాలపై సృజనాత్మక ప్రసంగాలు చేశారు. ఈ మూడ్రోజులలో అవతారుని ప్రేమ సందేశాలపై ప్రసంగాలతో పాటు, పలు సెంటర్ల ప్రేమికులు చక్కటి నాటికలు, నృత్యరూపకాలు, భజనలు నయన శ్రవణానందంగా ప్రదర్శించారు. ముందుగా తొలిరోజున ప్రార్థనల అనంతరం శ్రీమతి నీరుమతి పాంచల్, మెహెరాబాద్ సప్త వర్ణ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. శ్రీ ఎస్. (పట్నం) సత్యన్నారాయణ స్వాగతోపన్యాసం చేశారు. వివిధ బాబా సెంటర్లు – కదిరి, ధర్మవరం, హిందూపురం, అనంతపురం, పావగడ, కరీంనగర్, హమీర్‌పూర్, నౌరంగ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం కేంద్రాలు. గోపి & పార్టీ., పండుగ రమణ, హైదరాబాద్, సి.వై. చింతామణి, విజయనగరం, మల్లిక్ & పార్టీ, కాకినాడ, టి.వి.ఆర్టిస్ట్, కుమారి అనూహ్య, చెన్నై శ్రీను & పార్టీ, శ్రీ వి.కామేశ్వరరావు దర్శకత్వంలో, ఏడుమంది శ్రీకాకుంళం బాలికల అవతారుని సందేశాలపై నృత్య రూపకం , రాంచందర్, వెంకట్, సంగం నాయుడు బృందం వారి అవతార్ మెహెర్‌బాబా జీవిత చరిత్ర బుర్రకథ కార్యక్రమాలు చక్కగా నిర్వహించారు.

చెన్నై శ్రీను సంగీత దర్శకత్వంలో టి.వి. ఆర్టిస్టు బాల గాయని కుమారి అనూహ్య చేసిన అవతారుని నామం – అనూహ్య గానం, పేరిట రూపొందించిన నూతన సి.డి. లను లాంఛనంగా శ్రీ బి. రామక్రిష్ణయ్య అవిష్కరించారు. అలాగే శ్రీ రామాంజనేయులు రాసిన దివ్య ప్రేమ మేలుకొల్పు – గేయ ప్రచురణను శ్రీ దేవరావు, భైరమంగళ కేంద్రం, అవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ పట్నం సత్యనారాయణ గారి షష్ఠి పూర్తి

మహోత్సవాన్ని వేడుకగా జరుపుకున్నారు. అనంతరం **అయ్యో పొరపాటయ్యింది** – అని అవతారుని సందేశాత్మక నాటికను బాబా ప్రేమికులు శ్రీను, హరి, క్రాంతి చక్కగా ప్రదర్శించారు.

బాబా ప్రేమ సందేశాలపై ప్రసంగించిన **శ్రీమతి నీరుమతి పాంచాల్ , మెహెరాబాద్ ప్రసంగిస్తూ** ఒకసారి అమరతిథి రోజున మెహెరామాయిని నేను అడిగాను. ఏమనంటే, బాబా ప్రేమికులు చాలా మంది మెహెర్‌బాబా మానిఫెస్టేషన్, – అవతార ప్రకటీకరణ అని తరచు అందరూ అంటూ వుంటారు. ప్రకటీకరణ అంటే ఏమిటి? అని మెహెరామాయిని అమాయకంగా అడిగాను. మెహెరా ఏమని చెప్పిందంటే, ఇక్కడ ఉన్న క్రొత్త మనుష్యుల హృదయ పీఠంపై బాబా కూర్చొంటారు. అదే ప్రకటీకరణ అంటూ, ఈ అమరతిథికి విచ్చేసిన బాబా ప్రేమిక కుటుంబాలకు చెందిన ఈ పిల్లలంతా తిరిగి పుట్టిన బాబా ప్రేమికులే అని స్పష్టం చేసిందామె అని శ్రీమతి నీరుమతి అన్నారు.

బాబా ప్రేమికులు, టి. నాగేశ్వరరావు, హైదరాబాద్ ప్రసంగిస్తూ, మెహెర్‌బాబా తన ప్రేమికులతో అన్న మాటలు గుర్తు చేశారు. బాబా ఏమన్నారో వివరిస్తూ , నా ప్రేమికుల హృదయమే నా నివాసం. అదే నా చిరునామా నిజమైన ఆధ్యాత్మికత అక్కడే ఉంటుందని అవతారుడు పేర్కొన్నాడన్నారు.

**ఉత్తరాది బాబా ప్రేమికులు శ్రీ ప్రభు పొఫాలి ప్రసంగిస్తూ,** బాబా ఎప్పుడూ చెప్పేవారు. ఏమనంటే...నువ్వు నా దగ్గరకు వచ్చినప్పుడు నీ గురించి ఏమీ ఆలోచించకు. నీకు సంబంధించిన పూర్తి బాధ్యత నాది అని బాబా చెప్పేవారని గుర్తు చేశారు. ఏమైనా కష్టాలు ఎదురైతే, వాటిని ఆనందంగా భరించు.. అన్ని విషయాలు నేను చూసుకుంటాను. సృష్టి భారమంతా నా మీద ఉంది. నాకు సహాయం చేయి. అది నీకూ మంచిదని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ సహవాస్ కార్యక్రమంలో ఇంకా బాబా సందేశాలపై శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ దేవరావు – బెంగుళూరు, శ్రీమతి వేణీ కుమారి, శ్రీ కిలారి నాగార్జున, శ్రీ యం. మల్లికార్జునరావు, శ్రీ శ్యాం లాల్ వర్మ , శ్రీ ప్రసన్న కుమార్, ఎ.వి.జి. హరిప్రసాద్, శ్రీ లక్ష్మణదాస్ ,శ్రీ బాపిరాజు, నోరి హనుమతరరావు, శ్రీ పనసన్న, శ్రీమతి శివనాగేశ్వరి, శ్రీ ప్రకాష్‌రావు, శ్రీ సి.వై. చింతామణి ప్రసంగించారు.

24.07.2011 సాయంత్రం 4 గం॥ ల నుండి 6 గం॥ ల వరకు కదిరి పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో పలువురు పురప్రముఖులు, బాబా ప్రేమికులు పాల్గొన్నారు. శ్రీ రాంకుమార్ కదిరి సెంటర్ కార్యక్రమాల నిర్వహణ గురించి వివరించారు. శ్రీ మదవ గోపాల్ వందన సమర్పణ చేశారు.

సహవాస్ కార్యక్రమాలను శ్రీ హరి, శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ సి.వై.చింతామణి, శ్రీ టి.వి.నాగేశ్వరరావు, శ్రీమతి సుజాత చక్కగా నిర్వహించారు. ❀





# శ్రీకాకుళం సెంటర్ స్వర్ణోత్సవాలు

ఒకసారి బాబా తన మండలి సభ్యుడు ఏరుచ్‌తో మాట్లాడుతూ ఆధ్యాత్మికత అనుభవించాలంటే, నా ప్రేమికుల నడుమ వుండమని సూచించారట. ఈ మాటల్ని మెహెరాబాద్ నుండి ప్రత్యేకంగా శ్రీకాకుళం సెంటర్ స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొనేందుకై వచ్చిన దారా, అమృత్‌లు గుర్తుచేశారు. ఆ మాదిరిగా శ్రీకాకుళం సెంటర్‌వారి ఆధ్వర్యంలో ఆగస్టు 13,14 తేదీలలో కడు వైభవంగా జరిగిన రెండ్రోజుల సహవాస్‌లో ఎందరో బాబా ప్రేమికులు బాబావారి మధుర ప్రేమామృతంలో ఓలలాడారని, మా ప్రతినిధి శ్రీ పి. యస్. కె. శర్మ తెలియజేశారు. బాబా సోదరుని కుమారుడు దారా. ఆతను లండన్‌లో వుండేవాడు. డెహ్రాడూన్‌లోని బాబా ప్రేమికుడు శత్రుఘ్నకుమారుని కుమార్తె అమృత్. వీరిద్దరి వివాహం 1968 డిశంబరు 13న మెహెర్‌బాబా స్వయంగా జరిపించారు. వీరి వివాహంతో తూర్పు పశ్చిమ దేశీయుల్ని కలిపినట్లైందని బాబా చమత్కరించారని, దారా తెలిపారు. శ్రీకాకుళం స్వర్ణోత్సవ వేడుకులు ఆగస్టు 13న చాలా ఘనంగా ప్రారంభమైనాయి. అదే రోజున, 1953న మెహెర్‌బాబా డెహ్రాడూన్‌లో తన ప్రేమికలోకానికంతటికీ పర్వద్విగార్ ప్రార్థనను అందజేశారు. అలాగే, అదే రోజు 2002లో అలోబాలో మెహెరాజాద్‌లో బాబాలో ఐక్యమయ్యారని కార్యక్రమ నిర్వాహకులు ఆగస్టు 13 ప్రాముఖ్యతను గుర్తుచేశారు. ఈ రెండురోజుల సహవాస్‌లో ముఖ్య అతిథులతో కలిపి సుమారు 16 మంది వక్తలు అవతారుని సందేశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో ముందుగా సప్తవర్ణ పతాకాన్ని శ్రీమతి కె. మంజూష, శ్రీ కె. మురళి, యు.ఎస్.ఏ. అవిష్కరించారు. శ్రీ వి. కామేశ్వరరావు సాంస్కృతిక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. ఐదు నాటికల ప్రదర్శన, కొన్ని నృత్యరూపకాల ప్రదర్శన జరిగింది. కాగా, బాబా ప్రేమా మృతం నాటిక ప్రదర్శలో పాల్గొన్న విశాఖ సెంటర్ బాబా ప్రేమికుడు శ్రీ వి. చంద్రశేఖర్ (45), నాటిక ప్రదర్శనానంతరం అంటే ఆగస్టు 13 రాత్రి తీవ్ర గుండెపోటుతో బాబాలో ఐక్యమయ్యారని మా ప్రతినిధి తెలిపారు. భావూజీ తన సందేశాన్ని పంపారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేక సంచికను విడుదల చేశారు. స్థానిక సెంటర్ అధ్యక్షులు శ్రీ యస్.వి.సత్యనారాయణ సభికులకు స్వాగతం పలకగా శ్రీ రంగ ప్రసాద్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన నగర సంకీర్తన, అలాగే, **అంబరం తానై, సంబరం మనకిచ్చి, మనలందర్నీ దిగంబరం చేసి (సంస్కార రహిత), అహం ఏకం, సర్వం శ్యామలం అనే సత్యాన్ని బాబా తెలియజేశారంటూ** చేసిన డా. కేశవరావు, విజయవాడ చేసిన ప్రసంగం సహవాస్ హైలైటన్నది పలువురి అభిప్రాయం. ❀



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

ఆగస్టు 17వ తేదీన ఏమయిందో ఏమో కానీ, బాబా వారు చేతికందిన ప్రతి వస్తువునీ విసిరేశారు.

అక్షరఫలకాన్ని మధ్యాహ్నం ఒకసారి, రాత్రి మరోతూరి రెండుసార్లు గిరవాటేశారు.

అది గాలిలో పల్టీలు కొడుతూ దూరంగా వెళ్ళి పడింది.

అలాగే తమ్మ పడిగ (ఇంగ్లీషులో స్పిటూన్, దీన్నే వుమ్మి పాత్ర అనవచ్చు దానిని కూడా రెండు సార్లు దూరంగా విసిరేశారు.

ఇలా ఎందుకు చేశారు.

కోపం వచ్చిందా?

అయితే కోపం ఎందుకు వచ్చింది.

అయినా కోపం వచ్చిన ప్రతిసారీ, బాబావారు ఇలా ఎప్పుడూ ఏ వస్తువునీ విసిరేయ లేదు కదా!

ఇలాంటి ప్రశ్నలెన్నో శేష ప్రశ్నలానాడు.

అవతారుని ప్రతి చర్యనీ, ప్రతి మాటనీ మన పరిమిత జ్ఞానంతో అర్థం చేసుకోనే ప్రయత్నం చేయటం మన అందరి అలవాటు.

అది ఈనాటిదా!

సృష్టి ఆది నుంచీ వున్న అలవాటు.

అందుకనే కదా మనకి ఎన్నో ఎన్నెన్నో టీకాతాత్పర్య రచనలు వచ్చింది.

మన 'మిత' తత్వం పూర్తిగా తెలుసు కాబట్టి బాబావారు ఎన్నో సార్లు మన పరిమితిని గుర్తుచేసేవారు.

ఇదిగో ఈవాళ్ళ ఈ మాట నా భాషలో చెప్పాను, మీకు అంతుచిక్కదు ఇప్పుడు అన్న సందర్భాలు ఎన్నో.

అందువల్ల ఆ ఆగస్టు 17వ తేదీనాటి సంఘటన బాబావారి దైవ భాషకే పరిమితమయిన సంఘటన అని మనం సరిపెట్టుకోవాలి, అంతకంటే మరో గత్యంతరంలేదు ప్రస్తుతానికి.

ఆ సాయంత్రం అంటే 17వ తేదీ సాయంత్రం, బాబావారు తమ చిన్న మంచాన్ని డైనింగ్ హాల్‌కి మార్పించారు. చిన్న మంచం అనగానే ఇది ఏదో బుల్లి మంచం అనుకోనేరు. ఉత్తరాది ఇళ్ళల్లో ముందుగదిలో కుర్చీలు, సోఫాలతో పాటు వో చెక్క మంచం కూడా కనిపిస్తుంది. దీనిపై మెత్తని పరుపు వుంటుంది. ఒక్క మనిషి హాయిగా నడుంవాల్చవచ్చు. ముగ్గురు నలుగురు కూడా కూర్చోవచ్చు. అంటే అటు మంచంగా, ఇటు నలుగురు కూర్చొనే స్టూలుగా ఉపయోగపడుతుంది. దీన్ని **గడి** అంటారు హిందీలో.

మెహెరాబాద్ కొండపైన టిన్‌షెడ్‌లో బాబావారు ఉపయోగించిన **గడిని** చూడవచ్చు ఇప్పటికీ.

ఇంతవరకూ ఈ మంచాన్ని డైనింగ్ హాల్‌లో ఎప్పుడూ వేయలేదు.

మరి ఈ వేళ ఎందుకు వేయించారు.

ఇది ఇంకో చిక్కు ప్రశ్న కొంతమందికి.

పిల్లలు భోజనం చేస్తున్నంతసేపూ, బాబావారు మంచంపై కూర్చున్నారు.

పిల్లల ధ్యాస, దృష్టి, ధ్యానంపైకి మళ్ళింది. కొందరయితే, రాత్రి ఒంటిగంట నుంచి, సూర్యోదయం వరకూ ధ్యానంలో కూర్చొంటున్నారు.

నిద్ర తక్కువైతే ఆరోగ్యం పాడయిపోతుందర్రా అన్నా వినిపించుకోవటం లేదు.

ఇలా అయితే ఏలాగ? అందుకని బాబావారు ఆగష్టు 18న పిల్లన్ని ఒక్కక్కర్నీ పిలిచి మాట్లాడారు.

నిద్రపోయారా రాత్రి అని గ్రుచ్చి గ్రుచ్చి అడిగారు.

ఒంట్లో ఎలాగ వుందని ప్రశ్నించారు. పిల్లలు అమాయకులు. భగవత్ స్వరూపలని కదా మన నానుడి.

30 మంది పిల్లలు వున్నది వున్నట్లు చెప్పారు.

బాబా! మేము అర్థరాత్రి లేచి కూర్చొని ధ్యానం చేస్తున్నామన్నారు.

అర్థరాత్రి నుంచి సూర్యోదయం వరకు ధ్యానంచేసి, ఉదయాన్నే స్కూలుకి వెళ్ళి వస్తున్నా వాళ్ళ మొహాల్లో ఎక్కడా అలసట కనబడటం లేదు.

చాలా చురుకుగా చలాకీగా వుంటున్నారు. భగవత్ ధ్యానం ఓ టానిక్ వంటిదని అంటారు కొందరు. బహుశా అందుకేనేమో ఈ పిల్లలు హుషారుగా వున్నారనుకోవాలి.

19వ తేదిన బాబావారు వక్తృత్వ పోటీ పెట్టారు.

ఢాకే, రమ్జూ నాటి విజేతలు.

సాయంత్రం ఐదింటికి బహుమతి ప్రదానం అన్నారు.

పిల్లలు, పెద్దలు వచ్చారు బహుమతి ప్రదానోత్సవానికి.

ఎంతో సరదాగా వుంది వాతావరణం.

ఇంతలో ప్రత్యక్షమయ్యారు కోపంతో వూగిపోతున్న కొందరు. వాళ్ళ రాకతో వాతావరణం ఒక్కసారి వేడెక్కింది.

వీరంతా ఎవరని కదా మీ ప్రశ్న పాఠకమహాశయా!

ఐతే వినండి.

వీళ్ళ పిల్లలు బాబా దగ్గర మామూలు స్కూలు పాఠాలతోపాటు ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకొంటున్నారు.

మా పిల్లల్ని తీసుకుపోతాం! మాతో పంపేయండి! అని పట్టుపట్టారు. ఆఘా ఆలీ తండ్రి కూడా రంగ ప్రవేశం చేశాడు. వస్తూ కోర్టు ఆర్డరు తెచ్చాడు. ఆఘా ఆలీని తండ్రితో పంపేయాలన్న ఏక పక్ష ఉత్తర్వు అది.

ఇది అనుకోని పరిణామం.

పూర్వజన్మ సుకృతం కొద్దీ ఆధ్యాత్మిక ఓనమాలు నేర్చుకొంటున్న పిల్లల్ని పంపేయటమేనా! మరో ప్రత్యామ్నయం లేదా! జగన్నాటకంలో మరో అంతర్నాటకం ఇది.

పిల్లల తండ్రుల్ని బాబావారు కాసేపు ఓపికగా కూర్చోమన్నారు, ఏంచేద్దామంటారని మండలివారిని అడిగారు. ־

రెండు గంటలసేపు ఎవరికి తోచిన సలహా వారిచ్చారు.

మనమూ కోర్టుకి పోదాము అన్నారు కొందరు. అలా చేస్తే వాళ్ళకీ మనకీ తేడా ఏముంటుంది అన్నారు ఇంకొందరు.

వాళ్ళ అభిప్రాయం ఏమంటే, పిల్లల్ని వాపసు పంపేయాలి. ఈ గొడవకి తెర దింపాలి. కోర్టు కేసు, పాడూ వద్దు. ఈ అభిప్రాయంతో బాబావారు ఏకీభవించక పోవచ్చునుకొన్నారు చాలా మంది. ఎందుకంటే, పిల్లల పట్ల బాబా శ్రద్ధ, ప్రేమ మండలివారికి తెలీనిది కాదు.

అందుకే బాబావారి నిర్ణయం వార్నందర్నీ ఆశ్చర్యపరిచింది. కోర్టు గొడవలకి దూరంగా వుండాలన్న మాట ూాకు నచ్చిందని బాబావారు అన్నారు.

వెంటనే ఆఘా ఆలీని, ఇంకో ముగ్గుర్ని వాళ్ళ తండ్రులకి అప్పగించేశారు.

రుద్ధ కంఠంతో ఆ నలుగురూ ఆశ్రమానికి వీడ్కోలు చెప్పారు.

బాగా ప్రొద్దు పోయింది. రేపు ప్రొద్దునే వెడతామని వాళ్ళ తండ్రులు అన్నారు.

అలా అయితే మీ పిల్లల్ని మీ దగ్గరే పడుకోపెట్టుకోండి అన్నారు బాబా.





ఆఘా ఆలీ అందరు పిల్లల వంటివాడు కాడు అన్న సంగతి పాఠకులకి తెలుసు కదా!

ప్రేమాశ్రమం పిల్లల్లోనే మేలుజాతి రత్నం వాడు.

ఆ మాటే బాబా అన్నారు.

ఆలీ ఇక్కడే వుంటే బాగుండేదన్నారు.

అమ్మా నాన్న దగ్గరేవున్నా సంతోషంగా వుంటే మంచిదేనన్నారు.

ఆలీ బాగా నలిగిపోతాడు. ఆ బాధలే వాడిని నా దగ్గరకు చేరుస్తాయన్నారు. నీ కోసం తపించడం, బాధపడడం మంచిదేకదానన్నారు. వాడి నాన్న కనుక వాడిని ఇక్కడే వదిలి వెళ్ళి వుంటే బేషుగ్గా వుండేదన్నారు. ఒక వేళ ఆలీకి పిచ్చి ఎక్కితే, ఏముంది, వాడి తండ్రి వాడిని ఇక్కడికే నా దగ్గరకి మళ్ళీ వాపసు తీసుకు వస్తాడు అన్నారు.

ఆలీ చనిపోతే ముక్తి లభిస్తుందని స్పష్టం చేశారు.

ఏది ఏమయినా భగవత్ప్రేమ ఆలీకి శ్రీరామ రక్ష.

అది వాడి ఆస్తి. ఆ సొత్తుని ఎవరూ దోచుకోలేరన్నారు.

బాబావారు జూలై ఐదవ తేదీనుంచి ఉపవాసం వుంటున్న సంగతి పాఠకులకి గుర్తుంది కదా! టీ తప్ప మరేమీ తీసుకోవటం లేదు. అదీ పాలు లేకుండా. మరి పాలులేని టీ కషాయంలా వుండదూ! వుంటుంది. గరళ కంఠుడికి ఈ కషాయం ఓ లెక్కా ఏమన్నానా! అందుకనే కామోసు బాబాగారికి పాలులేని టీ అంటే అంత ఇష్టం. ఎప్పుడైనా వెలక్కాయల రసంతో చేసిన షర్బత్ కాస్తంత త్రాగుతున్నారు. నెలరోజులకి పైగా ఉపవాసం వుంటున్న వ్యక్తి ఎంతో నీరసంగా వుండాలి కదా! బాబావారిలో నీరసం లేశమాత్రం కూడా కనబడటం లేదు. పైగా హుషారుగా కన్పిస్తున్నారు.

నాగపంచమి పండుగ ఆగష్టు 20న వచ్చింది. నాగ దేవతని పూజిస్తారు ఆరోజున అందరూ. ఆ వేళ బాబావారు అహమ్మద్‌నగర్‌కి వెడదామన్నారు. అక్కడి నుంచి షెండీ గ్రామం వెళ్ళాలని నిర్ణయించారు.

షెండీ కార్యక్రమాన్ని బోర్కర్ ఏర్పాటు చేశాడు. జూన్‌లో టోకాకి మకాము మార్చాక బాబావారు ఎక్కడికీ వెళ్ళలేదు. ఇదే వారి మొదటి పొరుగూరి ప్రయాణం. వెంట మెరిడిత్‌స్టార్, పశ్చిమ దేశపు మహిళలు ఇద్దరు బయలుదేరారు. అబ్దుల్లా కూడా కదిలాడు. మండలివారు కొందరు, ఆశ్రమం పిల్లలు కొంతమంది కూడా బాబా వెంట నదర్ యాత్రకి బయలుదేరారు. ఇలా మొత్తం 18 మంది బాబా వెంట నగర్ యాత్ర చేశారావేళ.

వీరంతా ఉదయం ఏడున్నరకే టోకా నుంచి కదిలారు. అహమ్మద్‌నగర్ చేరేసరికి తొమ్మిదిన్నర అయింది. నగర్‌లో అడుగుపెడ్తూనే, అక్బర్ ప్రెస్‌కి వెళ్ళారు. అక్కడివారి ఆనందానికి అవధులు లేవు. బాబావారికి ఇష్టమైన పాటల్ని సితారపైన తుంబురపైన పాడారు.

ఈ సంగీత ఝరి మూడు గంటలు జరిగింది.

అల్పాహారం చేశాక బాబావారి బృందం షెండీ వెళ్ళింది. అక్కడ బాబావారి రాక కోసం ఏర్పాట్లన్ని గ్రామపెద్ద పటేల్ స్వయంగా చేశాడు. వూరి పొలిమేరల్లోనే బాబావారికి ఘన స్వాగతం పలికారు. పటేల్ ఇంటికి బాబావారిని మేళతాళాలతో వూరేగింపుగా తీసుకువెళ్లారు. అక్కడ చాలామంది బాబావారికి పూల మాలలువేసి తమ భక్తి ప్రకటించారు. బాబావారి దర్శనానికి ఎందరో తరలి వచ్చారు. వారందరికీ ప్రేమాశీస్సులు అందించి, బాబావారు టోకాకి రాత్రి ఏడింటికి తిరిగి వచ్చారు.

ఛాన్జీ తమ్ముడు నౌరోజీ దాదా ఛాన్జీ బొంబాయి నివాసి.

అతనికి రక్త విరోచనాలు పట్టుకొన్నాయి.

ఏ మందూ పట్టు ఇవ్వటం లేదు.

ఏం చేస్తే తగ్గుతాయో తెలీదు.

ఆ సమయంలో బాబావారి పిలుపు అందింది. టోకా రమ్మన్నారు. వెంటనే కొండంత ఆశతో టోకా వచ్చాడు. బాబావారి స్పర్శతోనో, వారిచ్చే మందుతోనో తనకు రక్తవిరోచనాల నుంచి ముక్తి లభిస్తుందనుకున్నాడు. కానీ నౌరోజీకి బాబావారు నిరాశ కల్గించారు. 'రోజూ చపాతీలు తిను, పాలు త్రాగు' అన్నారు బాబా. చపాతీలతో ఏమౌతుంది? పాలకి విరోచనాలు తగ్గుతాయా? అనుకొన్నాడు. అలా అని బాబావారి ఆదేశాన్ని పెడచెవిన పెట్టలేదు. చెప్పినట్లే చపాతీలు తిన్నాడు. రెండు రోజులు పాలు త్రాగాడు. అయినా విరోచనాలు తగ్గలేదు.

ఆగష్టు 21న బాబావారు కొత్త మందు ఇచ్చారు.

చపాతీలు మానేయి.

అన్నం తిను అన్నారు.

హమ్మయ్య! ఇది బాగుంది. చపాతీలు నమలలేకపోతున్నా, అన్నం తింటే హాయిగా వుంటుంది అని నౌరోజీ అనుకొన్నాడు.

కాని అన్నం వైద్యానికి ఉపశమనం దొరకలేదు సరికదా రక్త విరోచనాలు ఎక్కువైనాయి, ఏంచేయాలో పాలుపోలేదు. ఇంతలో బాబావారి సందేశం మోసుకువచ్చాడు ఛాన్జీ.

'నువ్వు బొంబాయికి తిరిగి వెళ్ళిపో ఇక్కడ వుండవద్దు', అన్నది బాబావారు పంపిన కబురు.

ఈమాట వింటూనే నౌరోజీకి తన తప్పు తెలిసివచ్చింది.

లెంపలు వేసుకొన్నాడు, నన్ను క్షమించు బాబా అని ప్రార్ధించాడు.

మీరేమి తినమంటే అదే తింటాను బాబా అని విన్నవించాడు.

మనస్ఫూర్తిగా నేను చెప్పినట్లు చేస్తావా అని బాబావారు నిలదీశారు.

ఏదో మొహమాటానికి నామాట వింటావా అని అడిగారు.

హనుమంతుడి ముందు కుప్పిగంతులా అన్నది పాత సామెత.





అవతారుని మాట ఒకసారి పెడచెవిని పెట్టవచ్చు కానీ, మళ్ళా మళ్ళా అలా చేసే సాహసం ఎవరైనా చేస్తారా అన్నది ఈనాటి మాట.

ఈ మాట నౌరోజీకి తెలియకపోతే కదా! అందుకనే వెంటనే మనస్ఫూర్తిగా మీ ఆదేశాన్ని పాటిస్తాను బాబా అన్నాడు. మీరంటే ఎంతో నమ్మకం వుందన్నాడు.

మీ మాటపై నాకెంతో గురి వుందన్నాడు.

బాబా చిరునవ్వు నవ్వారు.

గోధుమ పాలు తీసుకోమన్నారు.

గోధుమలు నానబెట్టి, తిరగలి పట్టి ఆ గుజ్జుని పిండితే పాలు వస్తాయి.

ఆ పాలని కళ్ళకద్దుకొని మహాప్రసాదమని త్రాగాడు.

ఒకటి రెండు రోజులకే విరోచనాలు తగ్గాయి.

క్రమంగా స్వస్థత చేకూరింది నౌరోజీకి.

హమ్మయ్య, అని వూపిరి తీసుకొన్నాడు.

ఆగష్టు 21న ఆఘా ఆలీని తండ్రి తీసుకువెళ్ళాడని పాఠకులకి గుర్తుంది కదా!

వాడిని ఇలా తీసుకుపోవటం ఇది మొదటిసారి కాదు.

అయితే ఎందుకనో ఈసారి బాబావారు నిర్లిప్తంగా వున్నారు.

వాడిని వెనక్కి తీసుకురమ్మన లేదు.

ఆలీ కథపై తెరపడిందేమోనన్న భావన కల్గిస్తూ, బాబావారు మిగిలిన పిల్లలపై దృష్టి పెట్టారు.

వాళ్ళ ఆధ్యాత్మిక శిక్షణ పట్ల ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు.

పిల్లల దృష్టికూడా బాబావారి కేసి మర్లింది.

బహుశా ఇందుకనేనేమో, ఆగష్టు 22న బాబావారు ఓ ఆర్డరు జారీచేశారు.

దీని సారాంశం ఏమిటంటే, పిల్లలు స్కూలుపాఠాలు ఓ నెలరోజులు సరిగా చదవకపోయినా పట్టించుకోకూడదు.

వాళ్ళు ఎప్పుడు బాబావారి దగ్గరకి వెళతామన్నా మండలివారు అడ్డుచెప్పగూడదు. ఇది కొత్త ఆటవిడుపు పిల్లలకి.

బాబావారు ఎక్కడికి వెళ్ళినా, ఆయన చుట్టూ చేరేవారు.

బాబావారి కనుసన్నల్లోనే ఎక్కువసేపు వుండాలన్న తాపత్రయం కావచ్చు అది.

పిల్లలు ధ్యానం చేస్తున్నారు రోజూ. చాలా మంది అర్ధరాత్రి లేచి ధ్యానంలో కూర్చొంటున్నారు. అలాగని చదువు అశ్రద్ధ చేయటం లేదు.

రోజూ స్కూలుకి వెళ్తున్నారు.

పాఠాలు శ్రద్ధగా వినేవారు.

ఆటల సమయంలో ఆడుకొనేవారు.

రాత్రి చదువుకి కేటాయించిన సమయంలో మాస్టారు చెప్పిన పాఠాలు వల్లెవేస్తున్నారు. హోమ్ వర్కు చేస్తున్నారు. వేళపట్టు భోజనం చేసేవారు. నిద్ర తక్కువైనా వీళ్ళలో అలసట కనిపించేది కాదు. ఇది శుభ సూచకమన్నారు బాబా. వీళ్ళ ఆసక్తి, ఉత్సాహం నాకు ముచ్చట వేస్తున్నాయన్నారు. ప్రేమ వాహినిలో ఓలలాడుతున్నారు పిల్లలు. అందుకనే ప్రేమాశ్రమంలో కొత్తదనం కనిపిస్తోంది.

భీవా అన్న కుర్రవాడు బాబావారి దృష్టినాకర్షించాడు.

తరుచు పిలుస్తున్నారు వాడిని. వీపు తట్టుతున్నారు. ముద్దు పెట్టుకొంటున్నారు.

ఎంత అదృష్టవంతుడు భీవా అనుకొన్నారందరూ.

ఒకరోజు మధ్యాహ్నం ఒకటిన్నరకి ప్రేమాశ్రమం పిల్లలకి కబురు వెళ్ళింది.

బాబావారు రమ్మంటున్నారని. అందరూ బిల బిలా బాబా సన్నిధికి వచ్చారు.

ధ్యానం బాగా చేస్తున్నారా? అని బాబావారడిగారు అందర్నీ.

రాత్రి, తెల్లవారు ఝామున ధ్యానం చేస్తుంటే ఎలా వుంటోంది అని అడిగారు. కష్టంగా వుంటోందా? అని ప్రశ్నించారు. ఒక్క భీవా తప్ప అందరూ మాకేమీ ఇబ్బందిలేదన్నారు. ధ్యానం బాగా చేస్తున్నామన్నారు. భీవా వంతు వచ్చేసరికి వాడు పెదవి కదపలేదు సరికదా, కంటతడి పెట్టుకున్నాడు. ఎందుకు ఏడుస్తున్నావురా అంటే, మనస్సులో మాట చెప్పడానికి తటపటాయించాడు. బాబా అనునయంతో పెదవి విప్పాడు. ధ్యానం చేస్తుంటే ఎన్నో ఆలోచనలు వుక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. బాబావారి రూపం నా కళ్ళముందు మెదలటం లేదు అని మనస్సులోని బాధను బయట పెట్టాడు.

ఇంతేనా, దీని కోసమేనా నువ్వు తల్లడిల్లి పోయింది. ఏడవకు అని భీవాని బాబావారు బుజ్జగించారు.

ధ్యానం చూస్తుంటే ఎందువల్ల మనస్సుని వుంచటం కష్టమని బాబావారు చెప్పారు. మనస్సు కుదురుగా వుండదెప్పుడూ అన్నారు.

ఎప్పుడూ ఏదో ఒకటి ఆలోచిస్తూనే వుంటుంది మనస్సు.

అసలు ఆలోచనావాహినిలో కొట్టుకుపోవడమే మనస్సు ప్రత్యేకత అన్నారు. ఫలానా వ్యక్తిని గురించి ఆలోచించాలని వుండదు కానీ మనస్సుకి అదేమీ పట్టదు.

ఆ మనిషి గురించి తన ధోరణిలో ఊహిస్తూ ఫలానా సంగతిపైన దృష్టి పెట్టకూడదనుకొన్నా ఇంతే జరుగుతుందన్నారు.

ఇది మనస్సు ప్రత్యేక లక్షణం.

అందుకనే భయంకరమైనది మనస్సు అని అంటారని పేర్కొన్నారు.

మనస్సు ఒక శాపమన్నా అనవచ్చన్నారు.

భీవాకి ఎదురైన అనుభవం వాడికి ఒక్కడికే కాదు, ఇంకా ఎందరికో వస్తుందని తెలిపారు.





ధ్యానం చేద్దామని కూర్చొన్నారనుకోండి గురువుపైన కానీ, భగవంతునిపైన కానీ మనస్సుని లగ్నం చేద్దామనుకొన్నారనుకోండి అప్పుడు ఏమవుతుంది.

ఒక్కసారి ఆలోచనలు కుప్పలు తెప్పలుగా మీదపడతాయి.

ఉక్కిరి బిక్కిరిచేస్తాయి. కలలోనైనా ఊహించని సంగతులు, మనుష్యులు దృష్టి పథంలో మెలుగుతారు.

దొంతరు దొంతరులుగా ఆలోచనలు వచ్చి మనస్సును చుట్టుమట్టేస్తాయి.

ఇలా ఎందుకు జరుగుతుంది అంటే, ఆలోచనల్లో పడి కొట్టుకుపోవడమే మనస్సు పని అని బాబావారు చెప్పారు.

ఆలోచించడం తప్ప బుర్రకి మరో పని లేదన్నారు.

ఎప్పుడూ ఆలోచన, ఆలోచన, ఆలోచన ఇంతే దాని పని అన్నారు.

మరి జిజ్ఞాసి, జ్ఞాని, సాధకుడు ఏంచేయాలి? ఏం చేయాలి అంటే, బుర్రని తొలిచేస్తున్న ఆలోచనల్ని పట్టించుకోకూడదన్నారు. మనస్సు పరిపరి విధాల పరుగెడుతున్నా సరే ధ్యానం చేయాల్సిందేనన్నారు. ధ్యానం చేస్తుంటే రకరకాల ఆలోచనలు చుట్టుముట్టడం తప్పుకాదు. అదేమీ దోషం కాదు. సాధకుడిలో లోపం వల్ల కానే కాదు.

మనస్సు వున్నంత కాలం ఆలోచనలు వుంటాయన్నారు. ఉక్కిరి బిక్కిరి చేస్తుంటాయన్నారు. మరి సాధకుడు ఏం చేయాలి? ఆలోచనల్ని తరిమి వేయడానికి శతథా ప్రయత్నించాలి.

భగవంతుడిపై దృష్టి వుంచాలి. అంతేకాని చిరాకు పడకూడదన్నారు.

అయ్యో! ఇదేమిటి! ఇలా ఆలోచనలు బుర్రని తినేస్తున్నాయని బాధపడకూడదన్నారు.

ఎట్టిపరిస్థితుల్లోనూ ధ్యానం మానకూడదని స్పష్టంచేశారు.

ఇంకో మాట కూడా శెలవిచ్చారు.

బహుశా ఈ మాటని భీవా కోసమే చెప్పేరేమో అనుకోవాలి.

ఇంతకీ ఏం చెప్పారంటే..... ఆలోచనల చికాకులో ధ్యానం చేయలేకపోతే బాధపడకు. బాబాని ప్రేమించలేకపోతున్నానని ఏడవకు.

అర్ధరాత్రి మంచి నిద్ర వస్తుంటే లేచి ఎందుకు కూర్చొన్నావు.

ధ్యానం చేద్దామనే కదా! నీ అంతట నీవే లేచావు కదా!

ఎవరూ నిన్ను లేవమని బలవంతపెట్టలేదు కదా!

అందువల్ల ధ్యానం చేద్దామని లేచి కూర్చొవడంతోనే నీ పని సగం అయిపోయింది అని బాబావారు వివరించారు.

ఇంకో సంగతి శెలవిచ్చారు. అందరూ నిద్రపోతున్నా నువ్వు లేచి కూర్చొని బాబావారిపై ఏకాగ్రతతో ధ్యానానికి గంటలు కొద్ది కూర్చోవడం వల్ల నాల్గింట మూడు వంతులు పని అయినట్లేనని భరోసా పలికారు.

ఇహ ఒక వంతు పని మిగిలింది. అది ఏమిటి? ఒకే ఒక విషయంపైన మనస్సుని లగ్నం చేయడం. ధ్యానంలో ఒకే ఒక విషయం ఏముంటుంది! మనస్సుని బాబావారిపై కేంద్రీకరించాలి. మీ ప్రయత్నం చేయండి. ప్రయత్నం ఫలిస్తే మంచిది. ప్రయత్నం ఫలించదూ బాధపడకండి అని బాబావారు స్పష్టం చేశారు. మెలకువ తెచ్చుకోవటం, గంటల తరబడి కదలకుండా ధ్యానానికి కూర్చోవటంతోనే మీకు నాల్గింట మూడు వంతుల ఫలితం దక్కిందన్నారు. కళ్ళ ముందు మీ ఆరాధ్యరూపం కనబడకపోతే అది మీ తప్పు కాదన్నారు. నిరుత్సాహ పడకండి. ప్రయత్నం మానకండి అని చెప్పారు.

మీ వంతు ప్రయత్నం చేయాలి, పట్టుదలతో ప్రయత్నించండి అని హితవు పలికారు.

సితార తీగలపై సంగీతకారులు సప్తస్వరాలనీ పలికిస్తారు. మధుర స్వరాలనీ వినిపిస్తారు. మరి సితార తీగలని మీట లేని వ్యక్తి సితారను పారేయ కూడదు. సరికదా, సితారని శృతి చేసేందుకు ప్రయత్నించాలి. సితారపై రాగాలు పలికించాలన్న పట్టుదల వుండాలి. ఈ మాదిరిగా, ధ్యానానికి కూర్చొన్న వ్యక్తి కూడా పట్టు వదలకూడదు.

మనస్సుని ఉక్కిరి బిక్కిరి చేసే ఆలోచనల్ని పట్టుకొని, వాటి చెవులు మెలిత్రిప్పి గిరవాటేయాలి అని బాబావారు విశదం చేశారు. ఆలోచనల్ని దోమలతో పోల్చారు బాబావారు. రాత్రి నిద్రలోకి జారుకుంటుంటే, దోమలు జోరుగా గుయ్యిమంటే, కుట్టుతూంటే, చిరాకు వేస్తుంది కదా! అయ్యో దోమలు కుడుతున్నాయని ఏడుస్తూ కూర్చొంటామా ? అని ప్రశ్నించారు. అలా చేయరు కదా అన్నారు.

దోమల బెడద తప్పించు కోవడానికి వెంటనే ఏం చేస్తారు? దోమతెరని తెప్పిస్తారు.

అంటే, సమస్యకి పరిష్కారం వెదికారు.

– దోమతెర వేసుకోవటం వల్ల కుప్పలు తెప్పలుగా వచ్చినా దోమలు మిమ్మల్ని ఏం చేయలేవు. దోమతెర బయటే వుంటాయి. ఒకటి రెండు లోపలికి వచ్చినా మీరేమీ కంగారు పడరు. ఇప్పుడు ఏం చేద్దామని భయపడరు, అని దోమలు, దోమతెర ఉదాహరణ ద్వారా బాబావారు ధ్యానం పద్ధతిని పిల్లలకి అర్ధమయ్యేలా వివరించారు.

ఆలోచనలనే దోమల్ని దూరంగా వుంచడానికి ఓ చిట్కా చెప్పారు.

ఆ చిట్కా ఏమిటీ అంటే, బాబావారి నామస్మరణ. బాబావారిపైనే దృష్టిని కేంద్రీకరించండి. నా దివ్య రూపాన్ని మీ మనోఫలకంపై వుంచండి. నాపైనే ధ్యాస పెట్టి ధ్యానం చేయండి.

అలా చేస్తే, మీ ఏకాగ్రతని భగ్నం చేస్తున్న ఆలోచనలు వాటంతట అవే ఆగిపోతాయని బాబావారు ప్రేమాశ్రమం చిన్నారులకి భరోసా ఇచ్చారు. ఆలోచనలనే దోమలు కుట్టకుండా తప్పించుకోడానికి బాబావారిపై ధ్యానమనే దోమతెర వాడమన్నారు.

**(సశేషం)**





# ఏరుచ్



బాబా సేవలో తరించిన ధన్యజీవి, మండలి సభ్యుడు – ఏరుచ్.

ఆయన పూర్తి పేరు ఏరుచ్ బెహరంషా జెస్సావాలా.

భగవంతుని స్వరం The Tongue of God గా కీర్తిగడించారాయన.

మెహెర్‌బాబా సంజ్ఞలతో చెప్పే బాబా సందేశాలను ఏరుచ్ బాబా ప్రేమికులందరికీ అర్ధమయ్యేల వివరించి చెప్పేవాడు.

మెహెర్‌బాబా ఏరుచ్‌ని ఉద్దేశించి ఏమన్నారంటే – నేనెప్పుడైనా కొన్నిక్షణాలు వ్యక్తిగతంగా గడపాలనుకుంటే, అది ఏరుచ్‌తోనేనని అన్నారు.(1965 మే 25, 1965).

**"If ever I personally like the company of anyone, it is that of ERUCH"**

**- Meher Baba , May 25, 1965**

అందుకు, ఏరుచ్ నిరాడంబరంగా

**"Exercised my freedom to be His slave"**

అని సమాధానమిచ్చాడు.

అంతటి మహనీయుడు ఏరుచ్.

2001 ఆగస్టు 30, గురువారం అర్ధరాత్రి 2 గంటలు ప్రాంతంలో, (ఆగష్టు 31) ఆ భగవంతుని స్వరం బాబాలో లీనమయ్యింది.

ఏరుచ్ బాబా గురించి ఎన్నో విషయాలు, ఎంతో వివరంగా ఇంగ్లీషులో, హిందీలో అనర్గళంగా చెప్పేవారు. అమరతిథికి మెహెరాబాద్ వెళ్ళినపుడు పలు ప్రాంతాల నుంచి

వచ్చిన ప్రతివారిని ప్రేమగా పలకరించేవారు. ప్రతి ప్రేమికుడిని ఆలింగనమిచ్చేవాడు. ఆయన్ని ఆలింగనం చేసుకుంటే– మెత్తగా 'దూది పింజలా, 'తల్లి ఒడి'లో మాదిరిగా ఒక్క క్షణం – అన్నీ మర్చిపోయేలా– వుండేదని తమ అనుభూతిగా చాలా మంది చెప్తారు. అంతేకాదు– ప్రతివారిని కుశల ప్రశ్నలు – యోగక్షేమాలు– పేరు, పేరున అడిగి తెలుసుకునే వాడాయన. చక్కని చమత్కారి. సున్నితమైన చతురోక్తులతో మనస్సు గిలిగింతలు పెట్టేలా మాట్లాడేవాడు. మృధు భాషి. బాబా సేవకుడిగా ఎంతో ప్రేమతో, అందరినీ ఆప్యాయతతో పలకరించేవాడు.

**బాబా సమాధిని దర్శించుకుని, నేరుగా మీ ఇళ్ళకు వెళ్ళండని"**

ఏరుచ్ తరచు బాబా ప్రేమికులందరికీ హెచ్చరికగా గుర్తు చేసేవాడు.

బాబా భౌతిక శరీర త్యాగం చేశాక అంటే 1969 నుండి చాలా మంది బాబా ప్రేమికులకి ఏరుచ్‌తో తమ స్నేహం మరింత బలపడింది. చాలా మంది దగ్గర ఏరుచ్‌తో వారు జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలున్నాయి. ఎవరికి, ఎప్పుడు, ఏ సందేహం వచ్చినా, ఓ పోస్టు కార్డు రాస్తే, చక్కగా సందేహ నివృత్తి అయ్యేలా వెంటనే ఉత్తరం రాసేవాడాయన.

మెహెరాబాద్, మెహెరాజాద్‌లకు వెళ్ళిన వారందరితో బాబా సన్నిధిలో జరిగిన సంఘటలకు సంబందించిన ఎన్నో వాస్తవ విషయాలు ఏరుచ్ చక్కగా వివరించేవాడు. అలా ఏరుచ్ చెప్పిన ప్రతిమాటనీ ఇంగ్లీషు బాబా ప్రేమికులు చాలా మంది గ్రంధస్తం చేశారు. ఆ గ్రంధాలే నేడు బాబా ప్రేమికులందరికీ అమూల్య సాహిత్య సంపదగా నిలుస్తోంది.

ఏరుచ్, బాబా ప్రేమ సందేశాల్ని ఆచరణలో అమలుపరిచాడు.

మెహెర్‌బాబా ప్రేమతత్వం, మెహెరుని ప్రవచనాలు ఆచరణలో అసాధ్యం కాదని ఏరుచ్ రుజువు చేశాడు. బాబా ప్రేమికులందరికీ ఏరుచ్ ప్రాత స్మరణీయుడు. ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా నివాళిగా ప్రచురిస్తున్న ఒక సంఘటనను పరిశీలించండి. స్పందించ గలరు.

## నరసరావుపేట

గుంటూరు జిల్లా నరసరావుపేట బాబా సెంటర్‌లో అవతారుని విగ్రహ ప్రతిష్ట జరిగి నేటికి 16 సంవత్సరాలు నిండినాయి. ఈ సందర్భంగా, స్థానిక సెంటర్‌లో 16వ విగ్రహావిష్కరణ వేడుకులు కడు వేడుకగా ఆగష్టు నెలలో జరుపుకున్నామని సెంటర్ అధ్యక్షులు శ్రీ వంకాయల అచ్యుతరావు తెలిపారు.





# నేను ప్రత్యక్ష సాక్షిని...

**(ఏరుచ్ – సోదరుడు, మెహెర్‌వాన్ జస్సావాలా పంపిన కథాంశమిది)**

ఇది 1940 ప్రాంతంలో జరిగిన సంఘటన. ఆ సమయంలో ఏరుచ్ తన కుటుంబ సభ్యులతో పూనేలోని వారి సొంత ఇల్లు – 'బింద్రాహౌస్'లో ఉంటున్నారు. బాబా కబురు పంపినప్పుడల్లా మెహెరాబాద్‌కు వచ్చి బాబాని కలుస్తుండేవారు.

ఇక జరిగిన సంఘటన వివరాలు ఇలా వున్నాయి.

ఒకసారి మెహెర్‌బాబాకు బాగా ధనికుడైన ఒక వ్యక్తి బాబావారి దర్శనం కోసం వచ్చి, దర్శనానంతరం, అతను తిరిగి వెళ్ళిపోతూ, బాబా పాదాల దగ్గర బాగా డబ్బులున్న ఒక ప్యాకెట్‌ని వదిలిపెట్టాడు. ఏమిటది? అని బాబా అతడిని అడిగితే, 'ప్రేమతో సమర్పించుకుంటున్న ఒక చిన్న కానుక' అని జవాబిచ్చాడతను.

**కానుకలు ఏమీ వద్దు** – ఆ ప్యాకెట్‌ని తీసికెళ్ళమని బాబా అతడిని ఆదేశించారు.

కానీ, అతను ఎంతో ప్రాధేయపడి, బాబా చెంతనే ఆ ప్యాకెట్‌ని వుంచి వెళ్ళిపోయాడు.

బాబా ఏరుచ్‌ని పిలిచి, ఆ ప్యాకెట్ తీసుకుని, తన దగ్గరుంచుకుని, ఎవరైనా అర్హతగల వ్యక్తి లభించినప్పుడు ఆ ప్యాకెట్‌ని ఆతనికి ఇయ్యవల్సిందిగా కోరారు.

అయితే, అలాంటి అర్హత గల వ్యక్తిని నేనెలా గుర్తించగలను బాబా అని ఏరుచ్ అంటే, 'అన్నీ నీకే తెలుస్తాయి – భయం వద్దు, నా సహాయం వుంటుందని, బాబా హామీ ఇచ్చారు.

ఆ తర్వాత బాబా స్వయంగా తన చేతులతో ఏరుచ్ పాదాలు కడిగి, పాదాభివందనం చేశారు.

నీవు కూడా, ఆ ప్యాకెట్‌ను ఎవరికైతే ఇవ్వదల్చావో, ఆ వ్యక్తికి ప్యాకెట్‌ని ఇచ్చే ముందు, నేను ఏ విధంగా నీ పాదాలు కడిగి పాదాభివందనం చేసానో, నీవూ అలాగే చేయ్యాలని ఆదేశించారు.

నేను ఏరుచ్‌ను గత కొన్నేళ్ళుగా గమనిస్తున్నాను కదా! అదేమంటే, బాబా అతనికి ఏదైనా పని అప్పగిస్తే, ఆ పని పూర్తయ్యేవరకూ ఎంతో తొందరపడతాడు. ఎంతో ఆత్రుతతో వుంటాడు. ఎంత ఆత్రుతతో అంటే, ఒకవేళ అతని ప్రాణం పోయి, బాబా చెప్పిన పని చేయలేకపోతానేమోనన్నట్లు, బాబా చెప్పిన పనిని పూర్తయ్యేవరకూ నిద్రపోయేవాడు కాదు, అని మెహెర్‌వాన్ తన అన్న గారి గురించి అన్నాడు.

సరే.. బాబా ఇచ్చిన ఆ డబ్బుల ప్యాకెట్టుతో బాబా అప్పగించిన పనిని త్వరత్వరగా పూర్తిచేయాలనే తొందరలో ఏరుచ్ వున్నాడు. పాన్ షాపులు, చిన్న చిన్న దుకాణాల



దగ్గర, ఎక్కడైనా సరే, ఏ ఇద్దరు, ముగ్గురు కబుర్లు చెప్పుకుంటూ కనిపించినా, వాళ్ళ దగ్గర్నుంచి, బాబా వర్ణించిన అర్హత గల వ్యక్తికి సంబంధించిన వివరాలు ఏవైనా దొరుకుతాయేమోనని ఏరుచ్ ఎదురు చూస్తున్నాడు.

ఒకరోజున, ఒక చెరుకు రసం బండి ప్రక్క నుంచి నడుస్తుంటే, అక్కడున్న వాళ్ళు –

**ఫలానా వాని నిజాయితీ గురించి, ఆతనికి జరిగిన అన్యాయం గురించి...వారెంతో బాధపడుతున్న విషయం –** ఏరుచ్ చెవిని పడుతుంది.

అతను చాలా నిజాయితీ గలవాడు. ఎంతో ఆనందంగా ఉండేవాడు. అలాంటిది, కొందరు లంచగొండి అధికారులు అనవసరంగా, లేనిపోని కేసులలో ఇరికించి అతడిని ఇబ్బంది పెట్టారు. దమ్మిడీ ఆదాయం లేకుండా ఎన్నో కష్టాలు పడుతున్నాడు. అతడెంతో దురదృష్టవంతుడు కదా? అని ఆ చెరకు రసం బండి దగ్గర వాళ్ళు వారి స్నేహితని గురించి మాట్లాడుకోవడం, ఏరుచ్ చాలా స్పష్టంగా వింటాడు.

దాంతో ఏరుచ్ వాళ్ళ దగ్గరగా వెళ్ళి మీరెవరి గురించి మాట్లాడుకుంటున్నారని ఆసక్తిగా అడుగుతాడు.

ఏరుచ్‌ని అనుమానిస్తూ, 'నీకు అతడితో ఏం సంబంధం' అని వారు ఎదురు ప్రశ్న వేశారు. ఏరుచ్ జవాబుగా, ఏం లేదు – మా పెద్దన్న గారు – అలాంటి అవసరాలలో వున్న వారికి సహాయం అందిస్తుంటారు. ఆ రకంగా మీరు మాట్లాడుకుంటున్న వ్యక్తికేమైనా మా పెద్దన్న గారు సహాయం అందిస్తారేమోనన్న ఉద్దేశ్యంతో అడుగుతున్నానని, ఏరుచ్ చెప్పాడు. ఆ రకంగా ఏరుచ్ ఆ వ్యక్తికి సంబందించిన పూర్తి వివరాలు తెలుసుకుని, అతను వుంటున్న ఊరికి బస్సులో బయల్దేరాడు. అతను పూనే నుండి 60 కి.మీ. దూరంలో, పూనే – సతారా మార్గంలో 'భోర్' అనే గ్రామంలో వుంటున్నాడు.

ఏరుచ్ ఆ గ్రామానికి వెళ్ళి, అతని ఇంటికి వెళ్ళాడు. ఆ ఊర్లో అతని ఇల్లు పడిపోయేందుకు సిద్దంగా వుంది. ఒక మారుమూల, మురికి కాల్వల ప్రక్కన వుంది.

ఇంటి తలుపు తట్టగానే, అతని భార్య తలుపు తీసింది. ఆమె ఎంతో దీనంగా,





బాధతో, చిరిగిన దుస్తులతో కనిపిస్తుంది.

'మీ భర్త ఎక్కడ అని ఏరుచ్ ఆమెను అడిగితే, ఆమె భయపడ్తూ, ఆయన ఇంట్లో లేడు, బయటకు వెళ్ళాడంటుంది.

ఆయనతో మీకేం పని?

ఆయన ఏ తప్పు చేయలేదు అని ఆమె ప్రాధేయపడ్తుంది.

బహుశా, ఏరుచ్ కాఖీ దుస్తులతో ఉండటంతో, పోలీసు అధికారిగానో, లేదా ప్రభుత్వ అధికారనో ఆమె భటపడుతుంది.

అది సహజం కూడా!!

ఐతే, ఏరుచ్ ఆమెనెంతో శాంత పరిచి, తాను పోలీస్ ఆఫీసర్‌ను కాదనీ, ఆమె భర్తకు సహాయం చేయడానికే వచ్చానని చెప్తాడు.

మాకెలాంటి సహాయం వద్దు.

మీ సహాయం తీసుకున్నా తిరిగి చెల్లించ గల స్థోమత మాకు లేదు.

దయచేసి వెళ్ళిపోండి.

మాకెలాంటి సహాయం వద్దని ఆ ఇల్లాలు తిరిగి ఏరుచ్‌తో అంటుంది.

ఈ విషయంపై కూడా ఆమెను సావధాన పరచి, ఆమెకు నమ్మకం కలిగించాక, అప్పుడామె తన భర్త ఏదో పని మీద ఊరెళ్ళాడనీ, సాయంత్రానికి వస్తాడని చెప్పింది.

'భోర్' గ్రామం ప్రవేశంలో ఒక టోల్ గేటు వుంది. ఆ టోల్ గేటు అటెండర్‌గా ఆతను పన్జేస్తున్నాడని ఆమె చెప్పింది.

అయితే, నేను రేపు పొద్దున్నే వస్తాను.

వస్తూ, నాతోపాటు నేను చెప్పిన సహాయం కూడా తీసుకు వస్తాను.

దయచేసి నీ భర్తకు చెప్పి, నేను వచ్చేంత వరకూ బయటకు వెళ్ళకుండా చూడమని' ఏరుచ్ – ఆమెతో చెప్తాడు.

అందుకు ఆమె ఒప్పుకుంటుంది.

ఏరుచ్ పూనే తిరిగి వచ్చాడు.

ఆ రోజు రాత్రి బింద్రా హౌస్‌లో నాతో మాట్లాడుతూ, 'భోర్ గ్రామానికి పిక్నిక్‌గా వెళ్దాం. అక్కడ అతి పెద్ద డ్యాం వుంది. దాన్ని చూసొద్దామని నన్నూ రమ్మనమన్నాడు. అప్పుడు నేను చాలా చిన్నవాడినేమో, అలా ఏరుచ్‌తో అక్కడకెళ్ళడానికి నేను చాలా సంతోషించాను.

ఆ రకంగా, ఆ మర్నాడు, ఆ దరిమలా జరిగిన సంఘటనకు నేను ప్రత్యేక సాక్షినయ్యాను.

ఆ మర్నాడు ఉదయాన్నే భోర్ గ్రామం వెళ్ళే బస్సు ఎక్కాం.

మేం నేరుగా వారి ఇంటికెళ్ళాం.



Eruch Jessawala
with his wife
Khorshed.

ఆ వ్యక్తి మా కోసం ఎదురు చూస్తున్నాడు.

అతను 'ఇప్పుడు నేనేం చేయ్యాలని' ఏరుచ్‌ని అడిగాడు.

మా పెద్దన్నయ్య గారు మమ్మల్ని ఇక్కడకు పంపారు.

ఆయన దయతో మీకు ఏదో కొంత సహాయం అందించాలనుకున్నారు' అని ఏరుచ్ అన్నాడు.

'నేను అప్పుగా అయితే అంగీకరించను'. అప్పుగా ఇస్తే, తిరిగి దాన్ని చెల్లించ గల స్థోమత నాకు లేదు' అని ఆ వ్యక్తి నిక్కచ్చిగా చెప్పాడు.

ఇది రుణం కాదు.

తిరిగి చెల్లించాల్సిన పన్లేదు.

కేవలం మా పెద్దన్న గారు ఇస్తున్న **చిన్న ప్రేమ కానుక** మాత్రమే.

దయచేసి అంగీకరించమని ఏరుచ్ అన్నాడు.

'అయితే, ఒక్క షరతు.

అదేమిటంటే, ఈ డబ్బుల సంచీని మీకు బహుమతిగా ఇచ్చే ముందు, నేను మీ పాదాలు కడిగి, మీ పాదాలకు నమస్కరించాలి, అని అంటాడు.

అందుకు అతను ఎంతో అయిష్టతగానే అంగీకరించాడు.

దాంతో, ఏరుచ్ అతని పాదాలు కడిగి, పాదాభివందనం చేసి, డబ్బుల సంచీని అందజేశాడు.

ఇదంతా చూస్తూ, ఆ వ్యక్తి నిశ్చేష్టుడయ్యాడు.

వెంటనే ఏరుచ్ 'నాకేసి చూసి, వచ్చిన పనైపోయింది.

ఇక పద వెళ్దాం అన్నాడు.

అలా కొన్ని అడుగుల దూరం వెళ్ళామో లేదో, ఆ వ్యక్తి పరుగున వచ్చి, అయ్యా! మీరెవరు? ఈ బహుమతిని ఎవరు ఇవ్వమన్నారని అడిగాడు.

ఈ బహుమతిని మా పెద్దన్నయ్య ఇచ్చాడు.





ఆయనెంతో ప్రేమతో నీకు, నీ కుటుంబం కోసం మాకిచ్చి పంపాడు.

అంతకుమించి మరేమీ లేదన్నాడు ఏరుచ్ అతడితో.

అయ్యా, మీకు తెలుసా?

మీరు కనుక రేపు వస్తే, నేను ఇక్కడ కనిపించి వుండకపోదునన్నాడు.

ఎందుకో తెలుసా? నేనేం చేయదల్చానో అంటూ... నేను ఈ బాధలు తట్టుకోలేక, ఈ రోజునే ఇక్కడున్న పెద్ద రిజర్వాయర్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుని చచ్చిపోవాలనుకున్నాను.

జీవితంపై విరక్తి కల్గింది. అంతకుమించి నాకు మరో మార్గం కనపడ లేదు.

అలాంటి సమయంలో మీరు వచ్చి, బహుమతిగా ఈ ధనం ఇచ్చి, నాకు తిరిగి జీవితాన్ని ప్రసాదించారని థ్యాంక్స్ చెప్పాడు. ధన్యవాదాలు నాకు కాదు చెప్పాల్సింది.

దయగల భగవంతుడికి థ్యాంక్స్ చెప్పమని, ఆ భగవంతుడిని ప్రార్థించమని ఏరుచ్ ఆతనితో చెప్పాడు.

ఆ దరిమిలా, గబగబా నడుచుకుంటూ డ్యాం దగ్గరకు వచ్చాం.

ఏరుచ్ ముందుగా నాకు చెప్పినట్లు, పిక్నిక్‌గా డ్యాం అందాలు చూసుకొని, సాయంత్రానికి బస్‌లో తిరిగి పూనే చేరాం. ఈ కథాంశంలో మెహెర్‌బాబా కష్టాల్లో వున్న వ్యక్తికి తన ప్రేమ, కరుణ ద్వారా అతనికి అవసరమైన ధనం అందించడం మనం గమనిస్తాం.

అలాగే, బాబా ఎడల ఏరుచ్‌కు గల సంపూర్ణ విధేయత,

బాబా ఇచ్ఛకు కట్టుబడి, అతని క్రమశిక్షణ, నిబద్ధత ప్రస్ఫుటంగా కనబడతాయి.

మెహెర్‌బాబా స్వయంగా పేర్కొన్నట్లు, 'ఏరుచ్‌కి సాటి మరొకరు లేరు.

అవతారునికి పూర్తిగా అంకితమైన ధన్యజీవి ఏరుచ్ అని, ఏరుచ్ సోదరుడు మెహెర్‌వాన్ జస్సావాలా మెహెర్‌బాబా పత్రిక కోరిన సందర్భంలో మెహెర్‌బాబా పత్రిక పాఠకలోకానికి ప్రత్యేకంగా ఈ వ్యాసాన్ని పంపారు. కాగా 2001 సెప్టెంబరు సంచికలో ప్రచురించిన వ్యాసాన్ని, తిరిగి నేడు ప్రత్యేకంగా పునముద్రించడమైంది.

# నల్ల వెంకట నాయుడు బాబాలో ఐక్యం

విజయనగరం సెంటర్ అధ్యక్షులు శ్రీ నల్ల వెంకటనాయుడు బాబా నామ స్మరణతో ఆకస్మికంగా ఆగస్టు 13, తెల్లవారుజాము సమయాన తుది శ్వాస విడిచారు. బాబా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే నాయుడు గారి మరణం స్థానిక ప్రేమికులకు తీరని లోటు అని కార్యదర్శి శ్రీ కొల్లి రామారావు తెలిపారు.

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

కొత్తవాళ్ళెవరైనా వస్తే మొదట తల అంట కత్తిరించి ముఖం క్షవరం చేయించి మాసి ఉన్న బట్టలు తీయించేసి, స్నానం చేయించి తరువాత క్రిమి సంహారక భస్మం తలమీద చల్లించి (కొంతమంది పేలతో బాధపడేవారు) ఆపైన కొత్త కఫ్నీ తొడిగించేవారు.

ఒక గంటో ఎంతో ఆలీషాతో బాబా కూర్చొనేవారు. తరువాత అప్పుడప్పుడు ఇంకెవరి దగ్గరైన కూర్చోనేవారు. అలాంటి ఏకాంత సాంగత్య సమయాల్లో మిగిలిన వారినందరినీ బయట ఉండమని తలుపులు మూసుకొనేవారు. పదకొండు గంటలయే సరికి ఒకరిద్దరు సేవకులు అల్యూమినియం గిన్నెలలో గాని లేక చేతాశం రాగి గిన్నెలలో గాని ఘుమఘుమలాడే వాసనలతో భోజనం తలమీద పెట్టుకొని పట్టుకొనివచ్చి తలుపుదగ్గర నిలబడేవారు. బై దులేనా అక్కడున్న ఇంకొకరెవరేనా అవి అందుకొని తలుపుదగ్గర నీడలోపెట్టి కొన్ని అల్యూమినియం కంచాలు దొంతరగా వాటిదగ్గర ఉంచేవారు. లోపల పని అయిన తరువాత బాబా బయటకు వచ్చి క్రిందుగా ఉండే కుర్చీ పీటమీద కూర్చొని కంచాలలో భోజనం వడ్డించేవారు. ఒక గంటముందే ప్రత్యేకంగా ఆలీషాకి బాబా అన్నం పెట్టేవారు. అందరి భోజనాల సమయంలోనూ బాబా ఒక్కొక్కప్పుడు తన స్వంత చేతులతో ప్రత్యేకం ఒక మస్తుకి తినిపించేవారు. భగవదున్మత్తులు అనాధులు వరుసగా దొడ్లోకూర్చొని వాళ్ళ భోజనాలు వాళ్ళే తినేవారు. కొంతమంది నిశ్శబ్దంగా కూర్చొని తినేవారు. కొంతమంది స్వగతంగా ఏదో సణుగుతూ తినేవారు. కొంతమంది ప్రక్కవారితో ఏదో వాగుతూ తినేసేవారు. భోజనాలయింతరువాత ముసలివాళ్ళు కొంతమంది చలికి ఎండలో కూర్చొని వాళ్ళ నరాలకి వెచ్చదనం కల్పించేవారు. కొంతమంది దుప్పట్లలలో దూరి కునుకు తీసేవారు. మిగిలినవాళ్ళు నీడలోనో, ఎండలోనో వాళ్ళిష్టం వచ్చినచోట కూర్చునేవారు. మస్తులుకూడా అలాగే నిదరోతూనో సిగరెట్లు కాలుస్తూనో కబుర్లు చెప్పకుంటూనో కాలక్షేపం చేసేవారు. మళ్ళీ రెండు గంటలకల్లా వాళ్ళకి టీ ఇచ్చేవరకు ఎవరికి తోచిన పని వాళ్ళు చేసేవాళ్ళు. మామూలుగా బాబా మూడు గంటలకు మళ్ళీవచ్చి ఎవరితోనో ఒకరితో కూర్చొనేందుకు వచ్చేవారు. అప్పుడు వాళ్ళకి భౌతికంగాను, ఆధ్యాత్మికంగాను కావలసిన వేమిటో ఒకటి రెండు గంటలసేపు కనుక్కుని చూస్తూండేవారు.

రాత్రి భోజనం తొందరగా పెందరాళే అయిదు ఆరు గంటల మధ్య అయిపోయేది. దానికి కూడా మామూలుగా బాబాయే స్వయంగా వడ్డించేవారు. తరువాత ఇంక వాళ్ళకు యిష్టం వచ్చినట్టుండి హాయిగా కూర్చొని ఏదైనా చేస్తూనో ఏమీ చేయకుండానో ఉండేవారు. మస్తులు, దైవోన్మత్తులు వాళ్ళ ఆలోచనల్లో మునిగిపోయి అవిచ్ఛిన్నంగా ధూమపానం చేస్తూండేవారు. ఈ దినచర్య నిరాడంబరంగానూ, పరిశుభ్రంగానూ,





బలవర్ధకమైన ఆహారాలతో కూడానదిగానూ బాబా చేస్తూ తన పనివాళ్ళతో చేయిస్తూ ఉండేవారు. ప్రతి రోజూ బాబా వాళ్ళతో చేసే సాంగత్యానికి ఉన్న అంతరార్థ మేమిటో మనకు తెలియదుకాని ఒక్కమాట మాత్రం చెప్పవచ్చు. బాహ్యంగా ఈ జరిగే తతంగం అంతా ఇల్లు కట్టడానికి చుట్టూ బైటకట్టే కఱ్ఱలవలె కనపడుతుంది. ఆంతర్యంలో అదృశ్యంగా జరిగే నిర్మాణం ప్రభువు, నిర్మాత అయిన ఆ బాబాకే తెలియాలి.

ఆశ్రమవాసులు గురించి ఇదివరకే చెప్పేను. వాళ్ళు మూడు విధాలుగా ఉన్నారని. మస్తులు, భగవదున్మత్తులు, అనాధులు అని. వాళ్ళ అర్హతలను బట్టి ఎన్నాళ్ళుండాలనుంటుందో లేక ఎన్నాళ్లుండాలో అన్నాళ్ళుండడం, వెళ్ళాలంటే వెళ్ళడం. కొంతమంది బిక్షాటనే వృత్తిగా ఉన్నవాళ్ళని కూడా తీసుకొని వచ్చేరు. వాళ్ళు ముసలి వాళ్ళు, దుర్భరులు అవడంచేత అయితే కొంతమంది ఏమీ తోచకపోవడంచేత, సహజంగా వాళ్ళు పరాన్నభుక్కు లవడంచేత, బాబా కార్యమునకు పనికిరాని వాళ్ళడంచేత ఇక్కడుండడం వాళ్ళకి యిష్టంగా వుండేదికాదు.

దిక్కులేని వాళ్ళలో ఒక బీదవాడు వృద్ధుడండేవాడు. అతనిది అహమదు నగరం. వాణ్ణి వాడిపిల్లలంతా వదిలేసేరు. కాని ఒక గ్రుడ్డి కొడుకు మాత్రం వాణ్ణి అంటి పెట్టుకుని ఉండేవాడు. వాళ్ళిద్దరూ రోజూ అహమదునగర్‌లో తిరుగుతూ బిచ్చమెత్తుకుని పొట్టపోసుకునేవాళ్ళు. ఇంకో ముసలివాడు పాఠశాలలో ఉపాధ్యాయుడుండేవాడు. వానిని అట్టే రోజులుంచలేదు. అసలే దుర్బల హృదయుడు. అందులో మహాబలేశ్వరంలో చలి ఎక్కువగా వుండి జబ్బుచేస్తుందని పంపేసేరు. ఈ వృద్ధులందరిలోకి ఆశ్చర్యం గొలిపేవాడు పూనానుంచి వచ్చిన ఒక పొడుగాటి మనిషి. తెల్లటి గడ్డము – తల వెంద్రుకలు బుజాలమీద పడుతూండేవి. అవి పండిన గోధుమల వర్ణంలో ఉండేవి. చక్కని నీలికళ్ళు. దయ ఉట్టిపడే చిరునవ్వుతో దర్జాగా ఉండేవాడు. అతడు ఆధ్యాత్మిక మార్గంలో ఒక సాధకుడు. అతనికి మంచి కంఠం ఉండేది. తరుచుగా భక్తిరసంగా పాటలుపాడి సంతోషం కలుగజేసేవాడు.దైవోన్మతులలో ఇద్దరే ఒక విధమైన ప్రత్యేకత కలిగినవాళ్ళు. ఒకడు మొద్దులా ఉండే హాస్యగాడు, వాణ్ణి పహల్‌వాన్ అనేవారు. అహమదునగరం వెనుక సందుల్లో పడి తిరుగుతూండేవాడు. అయిదున్నర అడుగుల ఎత్తుండి పాతికేళ్ళ మనిషిలా ఉండేవాడు. స్నానం చేయించడానికి బట్టలు విప్పించేసరికి వీణ్ణి పహల్‌వాన్ అని ఎందుకు పిలిచేవారో తెలిసేది. కండలు తిరిగిన అందమైన శరీరం. ఒక్కొక్కప్పుడు గంభీరంగా ఉంటూంటే బలిష్ఠమైన వాడి శరీరము చూస్తూంటే భయావహంగా ఉంటుంది. కానివాడి స్వభావం మాత్రం ప్రేమగల ఒక పిల్లవాడిదిలా వుంటుంది. కొంతవరకు ఎక్కువ తెలివితేటలు లేకపోవడం వల్ల, తరువాత ఇతరులను సంతోష పరచడమంటే వాడికి ఇష్టంగా ఉండేది. ఇతరులకు సాయం చేయాలని వాళ్ళని సుఖపెట్టాలని ఉండేది వాడికి.

**(సశేషం)**

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.